VISALAANDHRA Phone 6396

ఉదయం

Regd No. H. 203

ఫోన్ నెం. 4134 & 5948

విశాలాంధ్ర

సంపుటి 16, సంచిక 256] విజయవాడ 9—12—1966 శుక్రవారం [6 పేజీలు 10 పై.

విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరం	రు 38 00	రు 45 00
ఆరు మాసాలు	19 00	22 50
మూడు మాసాలు	9 75	11 25
ఒక మాసం	3 25	3 75

కంచి, ధర్మవరం, కోయిల్, బెంగుళూర్, బెనారస్ పట్టుచీరలకు పేరు పొందిన

మెహర్ సిల్క్ షాప్

గవర్నరుపేట విజయవాడ-2

పొం. మాజేటి రామమోహనరావు ఎం.ఎ.

గుత్తపెట్టుబడుల గుప్పెట్లో నలిగిపోతున్న జాతీయార్థిక వ్యవస్థ

బ్యాంకులను జాతీయంచేయనిదే మోక్షంలేదని రాజ్యసభలో ప్రజాసోషలిస్టుసభ్యునివివరణ

ప్రయివేటు పెట్టుబడులలో 44 శాతం తాతా, బిర్లాల ఆధీనంలోనే గలవని వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబరు 8

కాంగ్రెసు ప్రభుత్వ అండదండలతో దేశంలోని కొద్ది గుత్తపెట్టుబడిదారీ కుటుంబాలు యావత్తూ దేశాన్ని తమ ఏలుబడిలో పాలిస్తున్నవని, రాజ్యసభలో నేడు గుత్తపెట్టుబడుల విచారణ సంఘం నివేదికపై చర్చను ప్రారంభిస్తూ ప్రజాసోషలిస్టుపార్టీ సభ్యులు శ్రీ చిన్‌కా బిహారీదాస్ విమర్శించారు.

కాంగ్రెసు ప్రభుత్వం గత 15 సంవత్సరాలుగా దేశంలో సోషలిజాన్ని స్థాపించటానికి గాక, కొద్దిమంది పెట్టుబడిదారులకు లాభదాయకంగా దేశార్థిక వ్యవస్థను తీర్చిదిద్దుతూ వచ్చిందని ఆయన నిశితంగా దుయ్యబట్టారు.

అసంఖ్యాక పెట్టుబడిదారులు ఆర్థిక వ్యవస్థను తమ గుప్పెట్లో పెట్టుకొనడం మాత్రమేకాక, రాజకీయ, రాష్ట్రాంగాధికారాలను కూడా హస్తగతం చేసుకొని జూస్తున్నారని ఆయన హెచ్చరించారు.

గుత్త పెట్టుబడుల విచారణ సంఘం కనబడేలేని మనుషుల దందంగా వ్యవహరించినదని, బ్యాంకులు పత్రికలు, వంటి ముఖ్య రంగాల జోలికి అది పోనేలేదనిఆయన ఆక్షేపించారు.

గుత్తపెట్టుబడుల విచారణ సంఘం చేసిన సిఫారసులపై వ్యాఖ్యానిస్తూ, రోగం నిర్ణయానికి తగిన మందును వాడలేదని ఆయన విమర్శించారు.

భారతదేశపు గుత్తపెట్టుబడులు మూలంగా ప్రజా జీవితం పూర్తిగా కలుషితమైపోతున్నదని, చివరకు అధికారులు, ప్రభుత్వ యంత్రాంగం, సామాజిక, సాంస్కృతిక జీవనం సైతం కలుషితమైపోతున్నవని ఈ విచారణసంఘం అంగీకరించినదని ఆయన పేర్కొన్నారు.

మానేజింగ్ ఏజెన్సీ పద్ధతిని వెంటనే రద్దుచేయాలని, బ్యాంకులన్నింటిని జాతీయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

దేశంలో గుత్త పెట్టుబడులు పెరగడానికి మానేజింగ్ ఏజెన్సీ పద్ధతి, బ్యాంకులు దోహదపడుతున్నవని ఆయన వివరించారు.

పిల్లాడు, తాతాలు దేశంలోని ప్రయివేట్ రంగంలోని మొత్తం పెట్టుబడులలో 44 శాతం తమగుప్పెట్లో పెట్టుకొన్నారని ఆయన పేర్కొన్నారు.

రు. 102 కోట్లు దాటిన పెట్టుబడి రు. 417 కోట్ల ఆస్తిపాస్తులుగల 56 కంపెనీలు తాతల ఆధీనంలో వున్నాయి కాగా రు. 76 కోట్లు దాటిన పెట్టుబడి, రు. 212 కోట్ల ఆస్తిపాస్తులు గలిగి 151 కంపెనీలు బిర్లాల ఆధీనంలో వున్నాయి.

లక్షిణక, షెహరోల్ అనబడిన ఈ రెండు పెట్టుబడిదారీ కుటుంబాలు, దేశ ప్రజల సొమ్ముతో తాంతమ సంబంధం గలిగిన కనీసం 100 సంస్థల నిర్వహణలను తమ గుప్పెట్లో పెట్టుకొని, శాసిస్తున్నారని ఆయన ఉటంకించారు.

శిశుఆహారం, టీ వనస్పతి, కుట్టుయంత్రాలు, అగ్గిపెట్టెలు, సబ్బులు, పౌడర్లు, టిపిలు, రేజర్ బ్లేడులు, టైరులు, న్యూస్‌ప్రింటు మొదలగు సరుకులన్నీ వీరి గుత్తాధికారంలోనే వున్నాయని ఆయన వివరించారు.

బ్యాంకులను జాతీయం చేయకుండా గుత్తపెట్టుబడులను అరికట్టడం అసాధ్యమని ఆయన వక్కాణించారు.

ఈ గుత్తపెట్టుబడిదారీ కుటుంబాలు తమ ఆధీనంలోగల కంపెనీల నిధులను సాంఘిక విద్రోహ చర్యలకు పెద్ద ఎత్తున వినియోగిస్తున్నారని ఆయన తెలిపారు.

గుత్త సంస్థలపై తీవ్రమైన పరిమితులను విధించాలని ఆయన సూచించారు.

పబ్లిక్ రంగాన్ని విస్తరించేసి దేశార్థిక వ్యవస్థలో దానికి కీలకస్థానం కల్పించాలని శ్రీ చిన్‌కా బిహారీదాస్ కోరారు.

ప్రపంచ కార్మిక సమాఖ్య సభలో చైనా అల్లరి

నోవియా, డిసెంబరు 7

ప్రపంచకార్మిక సమాఖ్యసమావేశంలో చైనా ప్రతినిధి కల్పించిన అటంకంవల్ల నేడు సభా కార్యక్రమం పూర్తిగా నిలిచిపోయింది.

సభాధ్యక్షులు, యూగోస్లావ్ కార్మిక నాయకులు లోన్‌చార్ కే ఎన్ని సార్లు హెచ్చరికలు చేసినప్పటికీ చైనా ప్రతినిధి వేదికపై నుంచి దిగిరాలేదు. సభలో కొంత సేపాగి ప్రతినిధులు మిగిలిన అంతా కోరినప్పటికీ చైనా ప్రతినిధి సభా మర్యాదను పాటించలేదు.

దీని లేక సభాధ్యక్షులు సమావేశాన్ని 25 నిముషాల సేపు వాయిదావేశారు.

తిరిగి సమావేశం ప్రారంభమైన పిమ్మట కూడా చైనా ప్రతినిధి వేదికపై అలాగే నిలబడి వున్నారు. పదినిమిషాలు గడిచాక, ప్రపంచ కార్మిక సమాఖ్య ప్రధాన కార్యదర్శి లూయీ సైలాన్ అంతర్జాతీయ గీతం గానం చేయడం ప్రారంభించగానే సభలోని ప్రతినిధులంతా లేచి నిలబడ్డారు.

చైనా, అల్బేనియా, ఉత్తర కొరియా, ఉత్తర వియత్నాం, క్యూబా ప్రతినిధులు మాత్రం తమసీట్లలో ఆసీనులై వున్నారు.

వివరణ సభాధ్యక్షులు సమావేశాన్ని రేపటికి వాయిదా వేశారు.

చైనాలో కార్మికులతో రెడ్ గార్డుల ఘర్షణ

కనీసం 31 మంది చనిపోయారని టాస్ వార్తా సంస్థ ప్రకటన

మాస్కో, డిసెంబరు 8

గత వారాంతంలో చైనాలో రెడ్‌గార్డులకు, కార్మికులకు జరిగిన సంఘర్షణలలో కనీసం 31 మంది మరణించారని 'టాస్' వార్తా సంస్థ పెకింగ్ విలేకరి తెలుపుతున్నాడు

చూస్పు చైనాలోని ఉషీ నగరంలో రెడ్‌గార్డులకు ఆ నగర సమితి నాయకత్వానగల కార్మికులకు మధ్య జరిగిన ఘర్షణలలో 31 గురు చనిపోయారు. చనిపోయిన వారిలో హెచ్చు మంది కార్మికులేనని ఆ టాస్ వార్తా సంస్థ వివరించింది.

చుంకింగ్‌లో 11 మంది మరణం

గత ఆదివారం చుంకింగ్‌నగరంలో కార్మికులు జరుపుకొంటున్న సభపై రెడ్‌గార్డులు దాడిచేసిన సందర్భంలో 11 మంది మరణించారు. ఈ ఘటనకు సంబంధించిన విషయాలను కార్మికులు బహిరంగ లేఖద్వారా ప్రకటించారు

షాంఘేలో, శెంసు రోజులపాటు రెడ్‌గార్డులకు, కార్మికులకు మధ్య జరిగిన ఘర్షణలలో 7 గురు చనిపోయారు.

చుంకింగ్ మధ్యజరిగిన 200 మంది మరణించారు.

ఉషీ నగరంలో జరిగిన ఘర్షణలలో 180 మంది గాయపడ్డారని 'టాస్' విలేకరి తెలిపారు.

ఉత్తరప్రదేశ్ ప్రభుత్వోద్యోగుల సమ్మె విస్తరణ

లక్నో, డిసెంబరు 8

ఉత్తర ప్రదేశ్‌లో తన నాయకులపై ప్రభుత్వం జారీ చేసిన అరెస్టు వారంట్లు రద్దు చేయాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు నిన్న ప్రారంభించిన సమ్మె నేడు రాష్ట్రంలోని కొత్త ప్రాంతాలకు, మరికొన్ని ప్రభుత్వ శాఖలకు విస్తరించింది.

పోలీసు నేడు మరొక కిసుందిని అరెస్టు చేశారు. దాంతో అరెస్టు అయినవారి సంఖ్య 14 కు పెరిగింది.

దుర్గాపూర్ ఘటనలపై రాజ్యసభలో ఘర్షణ

న్యూఢిల్లీ, డిసెంబరు 8

కేంద్ర పరిశ్రమలశాఖ స్టేట్ మంత్రి శ్రీ విజయేంద్ర మిశ్రా గత నెల సెప్టెంబరు 21 న దుర్గాపూర్‌లో జరిగిన మైనింగ్ అండ్ ఎలైడ్ మెషినరీ కార్పొరేషన్ పనులను కమ్యూనిస్టు నాయకత్వం క్రింద నడవబడుతున్న సంఘాన్ని నిండించినందుకు, పార్లమెంటులో కమ్యూనిస్టు సభ్యులకు, ఆయనకు మధ్య ఘర్షణ వచ్చింది.

యూనియన్ కార్యాలయాలపై దాడి చెయ్యడానికి కార్పొరేషన్ యజమానులు ఒక ట్రక్కును, జీపును సంఘ వ్యతిరేక శక్తులకు యిచ్చిన విషయం ఏమిటని కమ్యూనిస్టు సభ్యులు శ్రీ భూపేష్‌గుప్తా, శ్రీ నిరేన్ ఘోష్ మంత్రిని అడిగారు.

సెప్టెంబరు 21 న పనులలోకి వెళ్ళడానికి సిద్ధంగావున్న మేనేజిమెంటుకు అనుకూలంగా వుండే కార్మికులను కమ్యూనిస్టునాయకత్వాన వున్న యూనియన్ దెబ్బతీయాలనీ, అందుచేత పోలీసు రక్షణక్రింద కార్మికులను తీసుకు రావడానికి ట్రక్కు, జీపు సంపబడ్డాయనీ మంత్రి చెప్పారు. కమ్యూనిస్టుల ఆధ్వర్యాన పనిచేస్తున్న యూనియన్‌కు చెందిన కార్మికులను ఒక గదిలో పెట్టి హింసించిన ఘటనను మంత్రి నిరాకరించారు.

మిశ్రా యింకా ఏదో చెప్పబోతున్నారు. ఇంతలో శ్రీ భూపేష్ గుప్తా కలగచేసుకుని 'మీ ఉపన్యాసం మాకు అవసరంలేదు' అని అరిచారు.

మిశ్రా: నీడబాయింపుకు నేను జంకను. పనిచెయ్యడానికి అంగీకరించిన కార్మికులకు రక్షణ కల్పించడం ప్రభుత్వ రంగ పరిశ్రమ కర్తవ్యం.

భూపేష్‌గుప్తా: ఆ జీపులోను, ట్రక్కులోను హింసింపబడిన కార్మికులను తీసుకు రావడం, ఆ కార్మికుల యిళ్ళపైన దాడి చేయడం తనలోసహా దుర్గాపూర్ సందర్శించి వచ్చిన నలుగురు పార్లమెంటు సభ్యులు చూచివచ్చామనీ, అది యదార్థ విషయం కాదా అనీ మిశ్రాను ప్రశ్నించారు.

మిశ్రా: ఉభయ యూనియన్లకు మధ్య అనేక ఘర్షణలు జరిగిన విషయం యదార్థమేనని, రెండుయూనియన్‌లకు చెందినకార్మికులపైన పోలీసులు కేసులు రిజిస్టరు చేశారని చెప్పారు. కాని వాహనాలు మాత్రం కమ్యూనిస్టుల పలుకుబడిలోని కార్మికులను హింసించడానికి, కార్మికులను తీసుకురావడానికి ఉపయోగించలేదని చెప్పారు.

నిరేన్ ఘోష్: ఆ వాహనాలనిండా దుప్పట్లు, బొంబులు నింపారనీ, వాటిలోనే కార్మికుల యిళ్ళపై దాడి చేశారనీ, ఆ సందర్భంగా జనరల్ మేనేజరు పాత్ర ఏమిటనీ అడిగారు.

మిశ్రా: జనరల్ మేనేజరు విషయంలో పరిశీలన సమస్య ఉత్పన్నంకలేదనీ, ఉభయ యూనియన్లమధ్య జరిగిన పరిణామాలను పురస్కరించుకుని పోలీసులు కొన్ని కేసులు పెట్టారనీ చెప్పారు.

పశ్చిమ బెంగాల్‌లో వామపక్ష ఐక్యతకై జరిపిన తుది ప్రయత్నం వైఫల్యం

"మీరుచెప్పింది వినం! మేముచెప్పేదిలేదు!!"

మార్క్సిస్టు కమ్యూనిస్టుల అసంబద్ధ వైఖరి

"ఇది చాలా దురదృష్టకరమని" శ్రీ డాంగే ప్రకటన

కలకత్తా, డిసెంబరు 7

పశ్చిమ బెంగాల్‌లో కమ్యూనిస్టు పార్టీకి మార్క్సిస్టు పార్టీకి మధ్య ఎన్నికల ఒప్పందంకోసం కమ్యూనిస్టు అగ్రనాయకులు చేసిన తుది ప్రయత్నాలు సైతం విఫలమైనాయి. భారత కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధులు చేసిన ప్రతిపాదనలను మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీవారు పూర్తిగా నిరాకరించడమేగాక, వారు ఈ ఐక్యతికై ఎట్టి ప్రత్యామ్నాయ ప్రతిపాదనలను సైతం చేయలేదు

భారత కమ్యూనిస్టుపార్టీ ఛైర్మన్ శ్రీ ఎస్. ఎ. డాంగే నేడిక్కడ ఒక పత్రికా సమావేశంలో మాట్లాడుతూ ఈ విషయాన్ని తెలిపారు. ఉభయ పార్టీల మధ్య ఎన్నికల ఒప్పందానికి తమ వాళ్ళు చేసిన తుది ప్రయత్నం సైతం ఫలం కాకపోవడం "దురదృష్టకరం"మని ఆయన అన్నారు.

పశ్చిమ బెంగాలు వామపక్షపార్టీల ఐక్యసంఘటన విఫలమైనప్పటికీ పశ్చిమ బెంగాల్‌లోని ప్రజాతంత్ర శక్తులు కాంగ్రెస్ ను ఓడించగలవన్న ఆశ మాత్రమే చివరకు మిగిలిందన్నారు.

బెంగాల్‌లో సీట్ల కేటాయింపులవిషయమై ఉభయపార్టీలమధ్య ఉత్పన్నమైన వివాదాలను తొలగించడానికి తుది ప్రయత్నం చేసే నిమిత్తమై భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీ యుతులు ఎస్. ఏ డాంగే, పంజాబ్ రాజేశ్వరరావు, భూపేష్‌గుప్తాలు ఇక్కడికి వచ్చిన విషయం వారాంతులకు విదితమే.

రానున్న జనరల్ ఎన్నికల్లో కాంగ్రెసును ఓడించే నిమిత్తమై పశ్చిమ బెంగాల్ వామపక్ష ఐక్యసంఘటనను స్థాపించే దృష్ట్యా, సీట్ల కేటాయింపు విషయంలో భారత కమ్యూనిస్టుపార్టికి, మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టికి మధ్యగల విభేదాలను తొలగించడానికై తాము కడదాకా పట్టుపడుతామని శ్రీ డాంగే చెప్పారు.

ఈ విషయమై వీరు మార్క్సిస్టు కమ్యూనిస్టు నాయకులు శ్రీయుతులు జ్యోతిబాసు, ప్రమోద్‌దాస్‌గుప్తా, నిరంజన్‌సేన్‌గుప్తాలతో చర్చించారు. సీట్ల కేటాయింపు విషయంలో ఉభయపార్టీలకు మధ్య ఏర్పడిన వివాదాలను, ఉభయ పార్టీలూ అంగీకారమైన ఒక మధ్యవర్తి పరిష్కారానికి వదలివేశామని భారత కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధులు, మార్క్సిస్టుపార్టీ ప్రతినిధులకు చూచించారు. ఈ ప్రతిపాదనను వారు పూర్తిగా నిరాకరించారు." మాతో ప్రతిపాదనను మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ నాయకులు పూర్తిగా నిరాకరించడంపట్ల మేము తీవ్ర విచారం తెలుపుతున్నాం. ఈ సీట్ల విషయంలో విభేదాలను తొలగించడానికి ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు చేయవలసినదిగా మేము వారిని కోరాం. కానీ వారు నిర్దిష్టమైన ప్రతిపాదనలు చేయలేదు" అని శ్రీ డాంగే వివరించారు.

మధ్యవర్తి తీర్పుపరిధిలో వివాదగ్రస్తమైన వార్డులను పూర్తిగా సంతృప్తి కరిగించమనవచ్చు - లేకపోనూవచ్చునని, అయితే అది పశ్చిమబెంగాల్ ప్రజానీకమూ మొత్తం దేశ ప్రజానీకమూ కాంక్షిస్తున్న విధంగా ఐక్యసంఘటన ఏర్పాటుకు ఒక "పెద్ద అవరోధాన్ని" అయినా తొలగించగలదని శ్రీ డాంగే అన్నారు.

6 లోక్‌సభ సీట్లతోసహా కేవలం 26 సీట్ల విషయంలో మాత్రమే ఉభయ పార్టీలకూ మధ్య వివాదం పొడసూపింది. ఈ ఆరు లోక్‌సభ సీట్లలోనూ ప్రస్తుతం కమ్యూనిస్టుపార్టీసభ్యులు గెలుచుకొంటున్న స్థానాల్లో మార్క్సిస్టుపార్టీ పోటీపడుతున్నది.

యుగోస్లావియాలో ఒక రాష్ట్ర ప్రభుత్వం రాజీనామా

శాసనసభలో బిల్లు వీగిపోయిన ఫలితంగా

బెల్గ్రేడ్, డిసెంబరు 7

యుగోస్లావియాలోని స్లొవేనియా రిపబ్లిక్ ప్రభుత్వం సామాజికార్థాభివృద్ధి వ్యవస్థను తగిందడానికి తలపెట్టిన ప్రయత్నాన్ని రాష్ట్ర శాసనసభ ఉపసంఘం తిరస్కరించడంతో, ఆ రాష్ట్ర ప్రభుత్వం రాజీనామా యిచ్చింది.

సామాజికార్థాభివృద్ధికి ప్రభుత్వం యిచ్చే పిరాణాన్ని తగిందడానికి ఒక బిల్లును ఆ ప్రభుత్వం శాసనసభ ముందుంచింది. శాసనసభ ఉపసంఘం ఆ బిల్లును 41-11 ఓట్లతో తోసివేసింది.

గత యుద్ధానంతరం యుగోస్లావియాలో ఒక రాష్ట్ర ప్రభుత్వం ఈ విధంగా రాజీనామా యివ్వడం యిదే మొదటిది.

కొత్త ప్రభుత్వ స్థాపనకు ఇప్పుడు చర్చలు జరుగుతున్నాయి.

భీమవరంలో ఉద్యోగుల ప్రదర్శన

భీ వరం, డిశంబరు 7

రాష్ట్ర కార్యాచరణ కమిటి పిలుపు నందుకొని భీమవరం తాలూకా ఎన్. జీ. వో. లు, ఉపాధ్యాయులు, 4 వ తరగతి ఉద్యోగులు తమ కోర్కెల సాధనకై నిన్న ఇక్కడ స్థానిక గ్రామోద్యోగ సంఘ భవనంలో సభ జరిపారు.

అంతకు ముందు ఎన్. జి. వో లు జరపతలపెట్టుకొన్న ప్రదర్శనకు, 144 సెక్షన్ ఉన్నదనే సాకుతో సర్కిల్ ఇన్‌స్పెక్టరు అభ్యంతరంపెట్టి అవరోధం కల్పించారు. పిమ్మట జరిగిన ఈ సభకు తాలూకా ఎన్. జి. వో సంఘ అధ్యక్షులు శ్రీ చుక్కన గంగరాజు అధ్యక్షత వహించారు.

సభలో ఎన్. జి. వో సంఘ కోశాధికారి శ్రీ సత్యనారాయణ, ఉపాధ్యాయ యూనియన్ ప్రతినిధి శ్రీ రామకృష్ణరాజు, శ్రీ సుబ్బరాజు, ట్రేడ్‌యూనియన్ ప్రతినిధి శ్రీ మోహయుద్దీన్, నాలవ తరగతి ఉద్యోగుల ప్రతినిధి శ్రీ తమ్మయ్యలు తమ కోర్కెలను గురించి ప్రసంగించారు.

శ్రీ గంగరాజు ప్రసంగిస్తూ ప్రభుత్వం వేతనాల కమిషన్ నియమిక రాకుండా జాప్యం చేస్తున్నందుకు నిరసనగా జనవరి 5 వ తేదీన ఎన్. జి. వో లు పని నిలుపుదల ఉద్యమాన్ని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

తమ న్యాయసమ్మతమైన అన్ని అంశాల కోర్కెల పట్లాన్ని ప్రభుత్వం ఆమోదించాలని డిమాండ్ చేశారు.

బెంగాల్ ప్రభుత్వ ఉద్యోగుల ప్రదర్శన

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశాలను ధిక్కరిస్తూ రాష్ట్ర సచివాలయం లో

కలకత్తా, డిసెంబరు 8

పశ్చిమ బెంగాల్ సచివాలయ ఆవరణలో నేడు రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నిషేధాజ్ఞను ధిక్కరించి, పెద్దప్రదర్శన జరిపారు.

సచివాలయ ఆవరణలో ఇలాంటి ప్రదర్శనలు జరుపరాదని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గత రాత్రి ఆదేశించారు.

ప్రదర్శనలో పాల్గొన్న కొందరు ఉద్యోగులను తరువాత పోలీసులు కస్టడీలోకి తీసుకొన్నారు.

మధ్యప్రదేశ్‌లో కాంగ్రెసుకు రాజీనామా

దామోహ్ (మధ్య ప్రదేశ్), డిసెంబరు 8

మధ్యప్రదేశ్‌లోనిదామోహ్ జిల్లాలో 5 వేల మంది కాంగ్రెసు సభ్యులు కాంగ్రెస్ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా నిచ్చి, జన కాంగ్రెసులో చేరిపోయినట్లు నిన్న ఇక్కడ జరిగిన బహిరంగసభలో ప్రకటించారు.

ఉక్కుఫ్యాక్టరీ స్థల నిర్ణయంపై రాష్ట్రపతికి శ్రీ తెన్నేటి విజ్ఞప్తి

హైదరాబాదు, డిసెంబరు 8

ఆంధ్రప్రదేశ్‌లో ఉక్కుఫ్యాక్టరీని నెలకొల్పి గతంలో చేసిన వాగ్దానాలను గౌరవించవలసిందిగాను, దేశంలో ప్రజాస్వామిక విధానాలను నెలకొల్పి, దేశాభివృద్ధి సవ్యతులక్షంలో వుంచేట్లు చూడవలసిందిగాను భారతప్రభుత్వానికి రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణ కలుగజేసుకుని చక్కచెయ్యవలసిందిగా శ్రీ తెన్నేటి విశ్వనాథం నేడు ఒక విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఉక్కు ఫ్యాక్టరీ స్థల నిర్ణయం విషయంలో రాష్ట్రపతి కలుగజేసుకోవలసిన సమయం ఆసన్నమైందనీ, ఆంధ్రప్రదేశ్‌లో బడబ ఉక్కుఫ్యాక్టరీని నెలకొల్పవలసిందిగా కోరుకూ జరిగిన ఆందోళనను అంచి చేయడానికిగాను వివిధప్రాంతాల్లో పోలీసులు జరిపిన కాల్పుల్లో తమకు అందిన సమాచారం ప్రకారం 32 మంది ప్రజలు చనిపోయారనీ (ప్రభుత్వ సమాచారం ప్రకారం 24 మంది), అందుచేత ఆ ఘటనలపై వెంటనే న్యాయవిచారణ జరిపించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రికి సంబోయిస్తానని, ఈ సందర్భంలో అరెస్టు చేయబడిన వారినందరినీ, ప్రత్యేకించి విద్యార్థులను విడుదల చేయాలని కూడా ఆయన విజ్ఞప్తి చేశారు.

బీహార్ రెవిన్యూ మంత్రి మరణం

పాట్నా, డిసెంబరు 7

బీహారు రెవిన్యూమంత్రి వర్కండ్ పాండే ఈ రోజు సుంకె పోలుపల్ల మరణించారు.

నేటి ఉదయం గుండెనొప్పి ప్రారంభమైనదనీ, దాక్టరు పరీక్షించేసరికే ఆయన పరిస్థితి ఆందోళనకరంగా వున్నదనీ, సాయంత్రం రెండుగంటలకు మరణించారని.

కాంగ్రెసు ఓటమికి ప్రతిపక్షాల ఐక్యత అత్యవసరం

శ్రీ తెన్నేటి వివరణ

విజయవాడ, డిసెంబరు 7

ఆంధ్రప్రదేశ్‌లో కనీస ఉమ్మడి కార్యక్రమ ప్రాతిపదికపై రానున్న ఎన్నికలలో ప్రతిపక్ష పార్టీలు ఐక్యంగా పోటీచేస్తే కాంగ్రెసును ఓడించి ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని యేర్పరచడం సాధ్యమేనని నేటి సాయంత్రం యిక్కడ స్టేట్ గెస్ట్ హౌస్‌లో జరిగిన పత్రికాగోష్ఠిలో ప్రజాపార్టీ నాయకులు శ్రీ తెన్నేటి విశ్వనాథం తెలిపారు.

దీనిసాధనకుతానుకొంటప్రయత్నం జరిపానని, అయితే ప్రతిపక్ష పార్టీలచే ఉమ్మడి కార్యక్రమ ప్రతిపాదనను అంగీకరింప చేయలేకపోయానని ఆయన అన్నారు.

చివరకు ప్రతిపక్ష పార్టీలు తమ మధ్య ఎన్నికలపొత్తులు చేసుకొని బహుముఖ పోటీలనువారించుకొన్నట్లయితే, కాంగ్రెసును అత్యధిక స్థానాలలో ఓడించవచ్చునని తెలిపారు.

విశాఖ ఉక్కు ఉద్యమంలో పోలీసుల అక్రమ కాల్పులు

విశాఖ ఉక్కు ఉద్యమం సందర్భంగా పలువ ప్రాంతాలలో పోలీసులు సాగించిన కాల్పులపై అనధికార న్యాయవిచారణ జరపవలసి న్యాయవాదులతో స్థానిక కమిటీలను ఏర్పాటు చేస్తున్నామన్నారు.

విశాఖపట్టణంలోతరచూ కాల్పులయిన్నూ,

(మిగతా 2 వ పేజీలో)

కేరళలో లోక్‌సభ సీట్ల పంపిణీపై ఒప్పందం

ఐక్యసంఘటన చర్చల సాఫల్యం

కాలికట్, డిశంబరు 7

కేరళలోని 19 లోక్‌సభ సీట్లు పంపిణీపై ఐక్య సంఘటనలోని వివిధ పక్షాలమధ్య ఒప్పందం కుదిరింది.

ఈ ఒప్పందం ప్రకారం మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ 9 సీట్లు, కమ్యూనిస్టుపార్టీ మూడుసీట్లు ఎస్. ఎస్. పి. కి 3 సీట్లు, ముస్లింలీగుకు రెండు, రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ, కర్షక్ తొజిలాలీ పార్టీలకు చెరొకటి కేటాయించారు.

శాసనసభసీట్ల విషయంలో ఐక్యసంఘటనలోని వివిధ పక్షాల మధ్య ఇంతకు పూర్వమే ఒప్పందం కుదిరింది.

అల్లకల్లోలాల మధ్య పంజాబ్ అసెంబ్లీ వాయిదా

చండీఘర్, డిసెంబరు 7

పంజాబ్ శాసనసభ సమావేశం నేడు కల్లోల దృశ్యాల మధ్య కాలనిర్ణయం లేకుండా వాయిదా వేయబడింది.

112 మంది ఆంధ్ర విద్యార్థులకు హిందీ స్కాలర్‌షిప్పులు

న్యూఢిల్లీ, డిసెంబరు 7

కేంద్ర విద్యామంత్రిత్వశాఖ 112 మంది ఆంధ్రవిద్యార్థులకు హిందీ స్కాలర్‌షిప్పులు మంజూరు చేసింది.

కేంద్ర మంత్రి పదవి వదలి శ్రీ సంజీవరెడ్డి తిరిగి రాష్ట్ర రాజకీయాల్లో ప్రవేశం?

మద్రాసు, డిసెంబరు 8

కేంద్రం నుంచి రాష్ట్ర రాజకీయాలకు తిరిగి రావలసిందిగా తాపంతో కేంద్ర రవాణా మంత్రి శ్రీ సంజీవరెడ్డిని గట్టిగా కోరుతున్నట్లు ఆంధ్రప్రదేశ్ విద్యామంత్రి శ్రీ బలరామరెడ్డి నేడిక్కడ పత్రికా విలేకరులకు వెల్లడించారు.

శ్రీ సంజీవరెడ్డి నిన్న హైదరాబాదుకు వచ్చారు. సంజీవరెడ్డి నాయకత్వాన్ని బలపర్చే వారంతా నిన్నశ్రీ సంజీవరెడ్డిని కలుసుకొని, తమ కోరికను వెల్లడించారని, అయితే శ్రీ సంజీవరెడ్డి ఇంతవరకు ఏ నిర్ణయానికి రాలేదని శ్రీ బలరామరెడ్డి తెలిపారు.

శ్రీ కొల్లినాగేశ్వరావు ప్రభృతుల రిమాండ్ పొడిగింపు

విజయవాడ, డిసెంబరు 8

విశాఖఉక్కు ఉద్యమం సందర్భంగా విజయవాడలో అరెస్టయిన కృష్ణాజిల్లా యువజన సంఘ కార్యదర్శి శ్రీ కొల్లి నాగేశ్వరరావు, మరి ఐదుగురి రిమాండును 14 వ తేదీవరకు నేడు ఫస్టు అడిషనల్ మేజిస్ట్రేటు పొడిగించారు.

అనావృష్టికి గురియైన మనదేశ ప్రజలను తోడ్పడండి

పిరాణాలను నగదు రూపంలో కానీ వస్తు రూపంలో కానీ ప్రధాన మంత్రి కరువు సహాయక నిధి

ప్రధాన మంత్రి సచివాలయం, న్యూఢిల్లీ-11 కు పంపండి.

DA. 66/61.

చేతి చేతి వెచ్చని చేతి
గిలి గిలి - చక్కిలి గిలి



జగపతి పిక్చర్స్
ఆగర్భపరులు
చిత్రంలో చూడండి!
నాగిరెడ్డి

విశాలాంధ్ర

చరిత్ర క్షమించని నేరం

పశ్చిమ బెంగాల్‌లో వామపక్ష ఐక్యసంఘటనకై జరిగిన తుదియత్నం విఫలం గావడం దేశంలోని వామపక్ష ప్రజాతంత్ర వర్గాలన్నింటికీ ఎంతో విచారం కల్గించే విషయం.

బెంగాల్‌లో వామపక్ష ఐక్యసంఘటనను స్థాపించే దృష్ట్యా సీట్ల కేటాయింపు విషయంలో ఉభయ కమ్యూనిస్టుపార్టీల మధ్య ఏర్పడిన విభేదాలను సర్దుబాటు చేయడానికి భారత కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ డాంగే, శ్రీ రాజేశ్వరరావు, శ్రీ భూపేష్‌గుప్త, మార్క్సిస్టుకమ్యూనిస్టు నాయకులు శ్రీ జ్యోతిబాసు, శ్రీ ప్రమోద్‌దాసుగుప్త తదితరులతో సంభాషణలు జరిపారు. భారత కమ్యూనిస్టుపార్టీ నాయకులుచేసిన ప్రతిపాదనలన్నింటిని మార్క్సిస్టుకమ్యూనిస్టు నాయకులుతిరస్కరించారు. పోనీ ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు ఏమైనా చేశారా? అంటే అందుకు గూడా వారు సంసిద్ధం కాలేదు.

ఉభయపార్టీలకు మధ్యఏర్పడిన వివాదాన్ని ఉభయ పార్టీలకు అంగీకారమైన ఒక మధ్యవర్తి పరిష్కారానికి వదలుదామని భారత కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధులు చిట్టచివరకు చేసిన సూచనను సైతం మార్క్సిస్టు కమ్యూనిస్టులు త్రోసి పుచ్చారు.

19 సంవత్సరాల ప్రజావ్యతిరేక పాలన ఫలితంగా ప్రజలకు దూరమైన కాంగ్రెస్‌ను గద్దెదింపడానికి, వామపక్షప్రజాతంత్రశక్తులన్నీకలిసి ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని ఏర్పరచడానికి పశ్చిమబెంగాల్‌లో ఎన్నడూలాని సదవకాశం నేడు ఏర్పడింది. అట్టి పరిస్థితులలో వామపక్షాలన్నీ ఐక్యమై కాంగ్రెస్‌నుఓడించి ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని ఏర్పరచవలసిన చరిత్రాత్మక కర్తవ్యం అభ్యుదయ ప్రజాతంత్ర శక్తులన్నిటిమీద పడింది. కాని ఈ సదవకాశాన్ని చేజేతులా మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ విచ్ఛిన్నం చేసింది.

వామపక్ష ఐక్యసంఘటన నిర్మాణంలో ప్రధాన భాగస్వాములుగా ఉండే వారెవరితోనూ సంప్రదించకుండానే మొత్తంస్థానాలలో అత్యధిక స్థానాలకు తమ పార్టీయే పోటీ చేస్తుందని ఏకపక్షంగా వారు తమ జాబితాలను ప్రకటించారు.

ఉభయ కమ్యూనిస్టు పార్టీల మధ్య బలాబలాలను నిరూపించుకునే సమస్యగా కాక, ఇతర అన్ని వామపక్షాలను, కాంగ్రెస్ నుండి విడిపోయిన బంగ్లా కాంగ్రెస్ మున్నగు ప్రజాతంత్ర పక్షాలను కూడగట్టుకొని రావలసి వున్న కర్తవ్యానికి తిలోదకా లిచ్చారు. కాంగ్రెస్ వ్యతిరేక ఓట్లు చీలిపోయే ప్రమాదాన్ని తెచ్చిపెట్టారు.

ఐక్యసంఘటనలో మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీయేసంఖ్యాబలంలో ప్రథమపార్టీగా ఉండేవిధంగా సీట్లు పదలడానికి కమ్యూనిస్టుపార్టీ ఇతర అన్ని వామపక్షాలు అంగీకరించినప్పటికీ, మొత్తం 280 శాసనసభ సీట్లలో 122 సీట్లు తమకే కావాలని గొంతెమ్మ కోర్కెతో పట్టుబట్టి కూర్చున్నారు.

ఈ వైఖరి అసమంజసమని భారత కమ్యూనిస్టుపార్టీయేగాక, ఎస్. ఎస్. పి., ఫార్వర్డ్ బ్లాక్ మొదలైన వామ పక్షాలు, బంగ్లా కాంగ్రెస్‌వంటి ప్రజాతంత్ర ప్రతిపక్షాలు ఎంత చెప్పినా మార్క్సిస్టు కమ్యూనిస్టులు తమ మొండిపట్టు వీడలేదు.

ఎస్. ఎస్. పి నాయకులు శ్రీ హెచ్. ఎ. కానల్ డిసెంబరు 5 న తేదీన 'బొంబాయి పత్రికా విలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ మార్క్సిస్టు కమ్యూనిస్టుల వైఖరికి బెంగాల్ రాష్ట్ర ప్రజలలోను, ప్రతిపక్షాలలోను తీవ్ర నిరసన వ్యక్తమౌతూందనితెలియ జేశారు.

మార్క్సిస్టు కమ్యూనిస్టులు ఒకవైపున కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా వామపక్ష ఐక్యసంఘటన నిర్మాణానికి తామే శతథా ప్రయత్నిస్తున్నట్లు, ఈ విషయంలో ఎవరికీ తీసిపోనట్లు పైకి ప్రకటిస్తూ ఆచరణలో అందుకు విరుద్ధంగా ప్రవర్తించుతున్నారని వేరే ఎవరూ చెప్పనక్కర లేకుండా వారి చేతలనుబట్టే రుజువు అవుతూంది. దీని ఆంతర్యం ఏమిటి?

సీట్ల కేటాయింపు విషయంలో భారత కమ్యూనిస్టుపార్టీప్రదర్శించుతున్న సర్దుబాటు ధోరణిని, ఐక్యసంఘటన ఏర్పడేటట్లు చూడాలన్న ఆతురతను ఒక బలహీనతగా ఎంచడమే గాక అసలు కమ్యూనిస్టుపార్టీ ఈ ఎన్నికలలో ఓడిపోయేటట్లు చేయాలనీ, తద్వారా సిద్ధాంత విషయాలలో తాము కమ్యూనిస్టుపార్టీకి అంటగడుతున్న 'రివిజనిజం' ఓడిపోయిందని నిరూపించాలనీ మార్క్సిస్టు కమ్యూనిస్టులు తమ ప్రధానోద్దేశ్యంగా పెట్టుకొన్నారు.

అందుకనే వారు ప్రస్తుతం కమ్యూనిస్టు పార్టీ సభ్యులున్న 13 శాసనసభ స్థానాల్లో 6 స్థానాలకు, 7 పార్లమెంటు స్థానాలలో ఆరింటికి కూడా పోటీ పెట్టడానికి సంసిద్ధమౌతున్నారు. పశ్చిమబెంగాల్ శాసనసభ సీట్లలో గాని, లోక్‌సభ సీట్లలో గాని ప్రస్తుతం మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ సభ్యులున్న ఏ ఒక్క సీటుకు భారత కమ్యూనిస్టుపార్టీ తన అభ్యర్థులను పోటీ పెట్టడంలేదు అయినప్పటికీ మార్క్సిస్టు కమ్యూనిస్టులు కావాలని కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థులకు పోటీ పెట్టి అందువలన కాంగ్రెస్ అభ్యర్థులు గెలువడానికైనా సరే అంగీకరించుతున్నారంటే కమ్యూనిస్టుపార్టీపట్ల వారికి గల గుడ్డి వ్యతిరేకత, దాయాది వైర ధోరణిని మాత్రమే వ్యక్తమవుతూంది తప్పితే రాజకీయ విజ్ఞత, వామపక్ష ప్రజాతంత్ర శక్తుల విజయకాంక్షమాత్రం కాదని స్పష్టమవుతూంది.

కాని విచిత్రమేమంటే తమకు బలంలేని నియోజక వర్గాలన్న పేరుతో-పశ్చిమ బెంగాల్ ప్రజల తీవ్ర అసహ్యానికి గురైన బడాపెట్టుబడిదారుల బంటు, భారతదేశంలో మితవాద అభివృద్ధి నిరోధక ముఠాకు, అమెరికా అనుకూలవర్గాలకు ప్రతినిధిఐన అతుల్య ఘోష్ తదితరులపైన మాత్రం మార్క్సిస్టు కమ్యూనిస్టులు ఓటమినే వీరు ప్రధానంగా కాంక్షించుతున్నారో లేక కమ్యూనిస్టు పార్టీ ఓటమినే ప్రధానంగా వాంఛించుతున్నారో ప్రజలు అర్థం చేసుకోలేకపోలేరు.

ఏదిఏమైనా, రానున్న జనరల్ ఎన్నికలలో ప్రజలు తీర్పు ఇవ్వడానికి సిద్ధమవుతున్నది ఉభయ కమ్యూనిస్టు పార్టీల మధ్య గల సిద్ధాంత విభేదాలమీదకాదు. మార్క్సిస్టు కమ్యూనిస్టుల పూహాజనిత 'రివిజనిజం' మీదా కాదు కాంగ్రెస్ దుష్పరిపాలన మీదనే వారు తమ తీర్పు యివ్వనున్నారు.

అంతేకాక వామపక్ష ప్రజాతంత్ర శక్తుల సమీకరణను, తద్వారా కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక పాలనను తొలగించడానికి ఎనరు కతకటంతా కృషి చేస్తున్నారో అ విషయాన్నికూడా చైతన్యయుతులైన ప్రజానీకం గమనించకుండా ఉండలేరు.

ఇట్టి సమైక్య కృషిని పశ్చిమ బెంగాల్‌లో మార్క్సిస్టు కమ్యూనిస్టులు భగ్నం చేశారు. భారత ప్రజాతంత్ర ఉద్యమ చరిత్ర క్షమించని నేరానికిఒడిగట్టారు.

ఆదాయంపన్ను ఎగవేసి పారిపోజూస్తున్న పహిలాజ్

రాజ్యసభలో సభ్యుల ప్రశ్నలపరంపర : తగిన చర్యలు గైకొంటామని మంత్రి హామీ

న్యూఢిల్లీ, డిసెంబరు 7

బొంబాయిలోని మెస్సర్స్ హెచ్. యస్. పహిలాజ్ అండ్ కంపెనీ ఆదాయం పన్ను ఎగవేతపై పలువురు ప్రతిపక్ష సభ్యులు నేడు రాజ్యసభలో ప్రశ్నలు వేశారు.

ఈ కంపెనీపై వచ్చిన ఎన్నుల ఎగవేతను సంబంధించిన కేసులపై ప్రభుత్వం తీవ్రంగా దర్యాప్తు జరుపుకున్నదని కేంద్ర ఆర్థికశాఖ స్టేట్‌మంత్రి శ్రీ బి. ఆర్. భగత్ చెప్పారు.

ఆదాయం పన్ను ఎగవేసిన శ్రీ పహిలాజ్ భారతదేశంలోని తన ఆస్తిపాస్తులను అమ్ముకొని విదేశాలకు పారిపోయేయత్నం ప్రయత్నిస్తున్నారని కొందరు సభ్యులు చెప్పగా, పక్షులను పంజరంనుండి పారిపోనిచ్చే ప్రశ్నలేదు' అని మంత్రి భగత్ చెప్పారు.

యస్. యస్. పి. సభ్యులు శ్రీ జి. ముదుహరి మాట్లాడుతూ, వాణిజ్యమంత్రి శ్రీ పరూఢాయిపాకు, శ్రీ పహిలాజ్‌ను మహారాష్ట్ర ప్రభుత్వంలోని రిజిస్ట్రేషన్ సీనియర్ అధికారి శ్రీ పుంజాని పరిచయం చేశారని, చెప్పారు. ఈ సీనియర్ అధికారుకు శ్రీ పహిలాజ్‌కు గల సంబంధంపై కూడా దర్యాప్తు జరుపుతారా? అని ప్రశ్నించారు.

తప్పక దర్యాప్తు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

ఇన్‌కంటాక్సు అధికారుల సహాయంతో ఎస్‌పోర్ట్సుమెంటు డైరెక్టరేట్ అధికారులు హెచ్. యస్. పహిలాజ్ అండ్ కంపెనీ భవనాలను సోదాచేయగా, తక్కువ లాభాలను చూపేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెల్పే పత్రాలు దొరికినమాట నిజమేనా? అని ఒక సభ్యుడు ప్రశ్నించారు. 64, 65 సంవత్సరాలలో వరుసగా రు 2¾ లక్షలు, రు. 19¾ లక్షలు కంపెనికి లాభాలు రాగా, లాభాలు వరుసగా 43 వేలు, 48 వేలుగా చూపించిన మాట వాస్తవంకాదా? అని అడిగారు.

సెప్టెంబరు 8 వ తేదీన ఎస్‌పోర్ట్సుమెంటు అధికారులు పహిలాజ్ కంపెనీ భవనాలను సోదాచేసి కొన్ని పత్రాలను స్వాధీనం చేసుకొన్నమాట నిజమేనని, ఆ పత్రాల ద్వారా సభ్యుడు చెప్పిన విధంగా తప్పుడు లెక్కలు సృష్టించేందుకు ప్రయత్నాలు జరిగినట్లు వెల్లడైందని మంత్రి భగత్ చెప్పారు. ఇన్‌కంటాక్సు ఎగవేతకు సంబంధించిన విషయంపై అందుకు సంబంధించిన అధికారులు దర్యాప్తు జరుపుతున్నారని అన్నారు.

న్యూయార్క్‌లోని భారత-నేపాల్ వినాశాల సంస్థకు పహిలాజ్ కంపెనీ ఎగుమతులు చేసినట్లు తెలియవచ్చిందని ఈ రెండు సంస్థల మధ్యగల సంబంధాలపైన, ఎగుమతుల్లో పహిలాజ్ కంపెనీ తీసుకొన్న కమీషన్‌పైన దర్యాప్తుసాగుతున్నదని ఆయన చెప్పారు.

ప్రాసిక్యూట్ కాకుండా తప్పించుకునేందుకు శ్రీ పహిలాజ్ విదేశాలకు వారిపోయి న్నట్లు ప్రచారం ప్రభుత్వ దృష్టికి వచ్చినా ఆయన భార్య, అక్టోబరు 16 న కొంతమంది ఎదుర్తాదారులు సాయంతో విదేశాలకు వెళ్ళగల్గిందని శ్రీ నిరేన్ ఘోష్ అన్నారు. ప్రభుత్వ వాణిజ్యసంస్థ పహిలాజ్ కంపెనీకి లైసెన్సులను మంజూరుచేసిందా? అని ఆయన ప్రశ్నించారు.

మంత్రి శ్రీ భగత్ సమాధానం చెబుతూ, శ్రీ పహిలాజ్ భార్య భారతదేశం విడిచి వెళ్ళిందీ లేనిదీ మనకు తెలియదని అన్నారు. దర్యాప్తులో ఆమె లేదన్నారు. ఆమె మెస్సర్స్ పహిలాజ్ అండ్ కంపెనీలో భాగస్వామి రాలేకాదో, పరిశీలించాల్సిన్నారు. వాణిజ్య సంస్థ లైసెన్సులను మంజూరు చేసిందా లేదా అన్న ప్రశ్నకు తనవద్ద సమాచారం లేదని, ఈ అంశం వాణిజ్య మంత్రిత్వశాఖకు సంబంధించిందని అన్నారు. అయితే ఆవిషయాన్నికూడా పరిశీలిస్తామని అన్నారు.

శ్రీ పహిలాజ్ విదేశాలు ప్రయత్నం చేయవచ్చని, ఆ తర్వాత తిరిగి పునరుద్భవించిందా? అని ఒకసభ్యుడు ప్రశ్నించగా, తనకు తెలియదని మంత్రి అన్నారు. శ్రీ పహిలాజ్ బ్రిటిష్ పాస్‌పోర్టు ఉన్నదన్నారు.

శ్రీ కె. కె. షా మాట్లాడుతూ, భర్తకు బ్రిటిష్ పాస్‌పోర్టు ఉంది. భార్యకు ఇండియా పాస్‌పోర్టు ఉంది. ఇన్‌కంటాక్సు విషయాలు అన్నీ తేలితేనేగాని విదేశీయులను సైతం దేశం వదలివెళ్ళనీయరని అనుకుంటివ్వరు. నిబంధనలు అలా వుండగా, శ్రీ పహిలాజ్ భార్య ఇన్‌కంటాక్సు అధికారులనుండి సర్టిఫికేట్ పొందకుండానే దేశాన్ని వదలి విదేశాలకు వెళ్ళిపోగలిగింది? అని ప్రశ్నించారు.

స్మిత్ ముఠాపై విల్సన్ కుతీరనిముమత

చమురు ఎగుమతులపై ఆంక్షలకు విముఖత; మధ్యవర్తి కృషి అంటూ దేవులాట

లండన్, డిసెంబర్ 7

దక్షిణ రొడీషియా తిరుగుబాటు ప్రభుత్వ ప్రధాని ఆయాన్ స్మిత్‌తో కాసు జరిపిన మంతనాలగురించి బ్రిటిష్‌ప్రధాని నేడు తమ పార్టీసభ్యుల జాతీయ సమావేశంలో నివేదికయిచ్చారు. దక్షిణ రొడీషియాకు చమురు ఎగుమతులమీద ఆంక్షలు పెట్టాలన్న సూచనను ఆయన దాటవేశారు. నిష్పాక్షికమైన మధ్యవర్తి ద్వారా యీ సంక్షోభాన్ని పరిష్కారం చేసుకొనేందుకు ప్రయత్నించాలని సూచించారు.

లేబర్‌పార్టీలోని అతివాద సభ్యులు దక్షిణ రొడీషియాకు చమురు ఎగుమతులను నిషేధించాలని చేసిన సూచనలకు ఆయన సమాధానంచెప్పకుండా దాటవేశారు. ఐక్యరాజ్య సమితికి వెళ్లిన విదేశాంగ మంత్రి జార్జిబ్రౌన్ అక్కడ జరిపే చర్చల పర్యవసానం తేలేవరకూ ఏమీచేయాలని ఆయన ప్రశ్నించారు.

మంత్రి శ్రీ భగత్ సమాధానం చెబుతూ, శ్రీ పహిలాజ్ భార్య భారతదేశం విడిచి వెళ్ళిందీ లేనిదీ మనకు తెలియదని అన్నారు. దర్యాప్తులో ఆమె లేదన్నారు. ఆమె మెస్సర్స్ పహిలాజ్ అండ్ కంపెనీలో భాగస్వామి రాలేకాదో, పరిశీలించాల్సిన్నారు. వాణిజ్య సంస్థ లైసెన్సులను మంజూరు చేసిందా లేదా అన్న ప్రశ్నకు తనవద్ద సమాచారం లేదని, ఈ అంశం వాణిజ్య మంత్రిత్వశాఖకు సంబంధించిందని అన్నారు. అయితే ఆవిషయాన్నికూడా పరిశీలిస్తామని అన్నారు.

శ్రీ పహిలాజ్ విదేశాలు ప్రయత్నం చేయవచ్చని, ఆ తర్వాత తిరిగి పునరుద్భవించిందా? అని ఒకసభ్యుడు ప్రశ్నించగా, తనకు తెలియదని మంత్రి అన్నారు. శ్రీ పహిలాజ్ బ్రిటిష్ పాస్‌పోర్టు ఉన్నదన్నారు.

శ్రీ కె. కె. షా మాట్లాడుతూ, భర్తకు బ్రిటిష్ పాస్‌పోర్టు ఉంది. భార్యకు ఇండియా పాస్‌పోర్టు ఉంది. ఇన్‌కంటాక్సు విషయాలు అన్నీ తేలితేనేగాని విదేశీయులను సైతం దేశం వదలివెళ్ళనీయరని అనుకుంటివ్వరు. నిబంధనలు అలా వుండగా, శ్రీ పహిలాజ్ భార్య ఇన్‌కంటాక్సు అధికారులనుండి సర్టిఫికేట్ పొందకుండానే దేశాన్ని వదలి విదేశాలకు వెళ్ళిపోగలిగింది? అని ప్రశ్నించారు.

ప్రశ్నలు-విమర్శలు

ఐ. యన్. టి. యు. సి. వెనుక అమెరికా డబ్బు సంచులు

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెసుకు అమెరికన్ల పెట్టుబడి

దొంగల ముఠాలు కొట్లాడుకున్నప్పుడు అవి ఏకంగా వున్నప్పుడు బయటకురాని పాత చోరీలుఎన్నో బయట పడుతుంటవి. అమెరికన్ గుత్తపెట్టుబడిదారీ వర్గాల పోషణ క్రిందవున్న అంతర్జాతీయస్వేచ్ఛా కార్మిక సమాఖ్య (ఐ. సి. యఫ్. టి. యు.) కి మన దేశంలో అనుబంధంగావున్న, ఐ యన్. టి. యు. సి. కి, హింద్ మజ్దూర్ సభకూ ఈ మధ్య యేర్పడిన తగాదాలో యిదే జరుగుతూ వుంది.

ప్రజా సోషలిస్టుపార్టీ కేంద్ర అధికార వారపత్రిక 'జనతా' నవంబర్ 13 వ తేదీన యిలా రాసింది:

"1965 ఏప్రిల్‌లో ఎన్నికైన ఐ. సి యఫ్. టి. యు. ఆసియా ప్రాంతీయ సంఘ కార్యదర్శి యస్. వి. మాథుర్ అక్టోబర్ 20, 21 తేదీల్లో ఢిల్లీలో జరిగిన ఐ. సి. యఫ్. టి. యు సమావేశంలో స్వచ్ఛందంగా తన పదవికి రాజీనామా యిచ్చాడు.

".....1965 ఏప్రిల్ వరకు మూడు నాలుగేళ్ళుగా తమ నాయకుల్లో కొందరుమంచికి ప్రపంచ సంస్థ నుండి మమకూ వచ్చిన ఆర్థికసహాయం నిలిచిపోవడానికి శ్రీ మాథుర్ కారణమని ఐ యన్. టి. యు. సి వారు భావించారు. అదే ఆయన రాజీనామాకు కారణమైంది ఐ. సి. యఫ్ టి. యు. అనుబంధంగా వున్న యూనియన్లను విచ్ఛిన్నం చేసేందుకు దుర్వినియోగ పరచడం. తమ కిచ్చే విరాళం నిలిపివేసే సంచుకు ఐ. యన్. టి. యు. సి. వారికి ప్రపంచ సంస్థ మీద కోపం వచ్చింది. జపాన్ కార్మిక సంస్థ డి. ఓ. యు. ఐ. ఇతో కలిసివారు ఆసియాలో ఐ. సి. యఫ్ టి. యు. మీద కత్తి గట్టారు.

"ఆసియా ప్రాంతీయ కార్యవర్గ బోర్డు సమావేశంలో ఒక ఒప్పందం కుదిరింది. డిసెంబర్‌లో హాంగ్‌కాంగ్‌లో జరిగే ఐ. సి. యఫ్.టి.యు సమావేశంలో శ్రీమాథుర్ ఎన్నికయ్యేలా తాముకోర్వాటుయిస్తామని యిందుకు ప్రతిఫలంగా, ఆసియాలోనిఐ. సి.యఫ్.టి.యు విద్యాభాగమూ, కలకత్తాలోని, ట్రేడ్‌యూనియన్ కాలేజీ మీద ఆధిపత్యమూ తమకే యివ్వాలని ఐ. యన్. టి. యు సి వారు నొక్కివక్కాణించుకున్నారు."

ఎన్నికలకు నిధి

కార్మికోద్యమంలో చిచ్చు పెట్టేందుకు మాత్రమే కాదు. వచ్చే జనరల్ ఎన్నికలలో ఖర్చు కోసం కూడా ప్రపంచ కార్మికసంస్థ అనే పేరిట చెలామణీ అవుతున్న యీసంస్థ మరికొన్ని లక్షల రూపాయలు ఐ. యన్. టి. యు. సి. కి యివ్వడానికి అంగీకరించింది. ఈవిషయాన్నికూడా ప్రజా సోషలిస్టు వర్గాలవారే బయట పెడుతున్నారు. ఇదీ కాంగ్రెస్ ఎన్నికల నిధికి చేయుతుంది.

ఎన్నికలు చేయగా జరిపిస్తామని వాగ్దానాలు చేసే ప్రభుత్వ నాయకులు అమెరికామన స్వంత ఎన్నికల్లో యిలా జోక్యం కల్పించుకోవడాన్ని ఎలా సమర్థిస్తారో. ఎన్నికల కమిషన్ వారేమంటారో.....

—న్యూ ఏజ్ డిసెంబరు 4

పార్లమెంటులో బౌడెన్ ప్రకటన

లండన్, డిసెంబర్ 7

దక్షిణ రొడీషియాకు జరిగే చమురు సరఫరాలపై ఆంక్షలు విధించాలని చాలా కామన్వెల్తు దేశాలు, బ్రిటన్‌ను వత్తిడి పెట్టనున్నవని, బ్రిటిష్ ప్రభుత్వ కామన్‌వెల్తు శాఖ మంత్రి హెర్బర్ట్ బౌడెన్ నేడు పార్లమెంటు సమావేశంలో చెప్పారు. ఐక్యరాజ్యసమితి తీసుకొనే తర్వాతి అడుగుగా దక్షిణ రొడీషియాపై మాత్రం ఆంక్షలు జరగవని. అంతేకాక బ్రిటన్ దక్షిణ ఆఫ్రికామధ్యవర్తుత్వానికి దారితీసేవిగాపరిణమించవని. బ్రిటన్ వాణిజ్య భాగస్వాములో నాలుగోస్థానం దక్షిణాఫ్రికాది. దక్షిణ రొడీషియా తనకు అవసరమైన చమురులో హెచ్చుభాగం అదేశంనుంచే తెప్పించుకుంటున్నది అని ఆయన చెప్పారు.

రొడీషియా వివాదంలో దక్షిణఆఫ్రికా మధ్యవర్తిత్వం

జోహాన్స్‌బర్గ్ (దక్షిణాఫ్రికా) డిసెంబరు 7

దక్షిణ రొడీషియా సమస్యను సామరస్య పూర్వకంగా పరిష్కారం చేసుకోవడం ఉభయులకూ ప్రయోజనకరంగా వుంటుందని, దక్షిణ ఆఫ్రికా శ్వేతజాతి ప్రధాని వోర్స్టర్ నిన్న బ్రిటన్‌కు, దక్షిణ రొడీషియాకు విజ్ఞప్తి చేశారు.

ఆర్థిక ఆంక్షలు విధించమని ఐక్యరాజ్యసమితిని బ్రిటన్ కోరడంవల్ల ఉభయులమధ్య అపేక్ష కాపేషాలు పెరగడమే తప్ప ప్రయోజన మేమీ వుండదని ఆయన విల్సన్‌కు సలహా చెప్పారు.

కామన్వెల్తు సభ్యులతో బ్రౌన్ మంతనాలు

బి.బి.సి, డిసెంబరు 7

భద్రతా సంఘ సమావేశంలో పాల్గొనేందుకు వచ్చిన బ్రిటిష్ విదేశాంగ మంత్రి జార్జిబ్రౌన్ నేడు వివిధ కామన్వెల్తు దేశాల ప్రతినిధులతో సంప్రతింపులు జరిపారు.

దక్షిణ రొడీషియా తగాదా విషయంలో తమ ప్రభుత్వం అనుసరించవలసిన తమ పెట్టిన కర్తవ్యాలను ఆయన వారికి వివరించినట్లు తెలుస్తున్నది.

'అమెరికా సంఖ్యాబలం వియత్నాంను ఓడించలేదు'

ఉత్తర వియత్నాం సర్వసైన్యాధిపతి వాన్ గున్ గియాన్ స్పష్టీకరణ

పారిస్, డిసెంబరు 7

సంఖ్యాబలం, వియత్నాం యుద్ధ భవిష్యత్తును నిర్ణయించజాలదు. అసంఖ్యాకమైన తన బలగాన్ని దించినా, వియత్నాం రంగంలో అమెరికా పైచేయి సాధించలేకపోయింది. అని వియత్నాం ప్రజాతంత్ర రిపబ్లిక్ సర్వసైన్యాధిపతి జనరల్ వాన్ గుయన్‌గియాన్ ఈ వారం హనోయిలో జరిపిన ఒక పత్రికా గోష్ఠిలో చెప్పారు.

అమెరికన్లు, వారి మిత్రులూ యీ యుద్ధంనుంచి బయటపడటం ఎలాగా అని ఆలోచించుకోవలసిన స్థితిలోవున్నారు. సంఖ్యాబలం యీ యుద్ధం భవిష్యత్తును నిర్ణయించలేదు. అని ఆయన అన్నారు.

లోగడ ఇంతోటైనా యుద్ధంలో తమ సైన్యం, తమకంటే పాలా అధునాతనమైన అయుధ సంపత్తి, హెచ్చు సంఖ్యాబలముగల ఫ్రెంచి బలాన్ని ఓడించాయని ఆయన చెప్పారు.

"మీరూంటే" అనే ఫ్రెంచి దినపత్రిక యీ గోష్ఠిని నేడిక్కడ ప్రచురించింది.

రాజాజీ 89 వ జన్మదినం

మద్రాసు, డిసెంబరు 8

స్వతంత్రపార్టీ అధ్యక్షుడు, బ్రిటిష్ నిష్క్రమణానంతరం, మొదటి భారతీయ గవర్నర్ జనరల్ శ్రీయుత్ చక్రవర్తుల రాజగోపాలాచారి శుక్రవారం తమ 89 వ జన్మదినోత్సవం జరుపుకున్నారు.

కీల్పాక్‌లోని ఆయన యింటికి వచ్చి పలువురు మిత్రులు, అభిమానులు ఆయనకు తమ శుభాకాంక్షలు తెలియజేశారు.

బాక్టు మౌంట్ బాటన్ (మాజీ భారత గవర్నర్ జనరల్) కూడా ఆయనను అభినందిస్తూ ఒక సందేశం పంపారు.

దొంగడబ్బును చెలామణి చేసేందుకై సృష్టించబడిన కళింగ ట్రస్టు :

పట్నాయక్ దృక్పథంపై ప్రతిపక్షసభ్యుల ప్రశ్నలవర్షం

న్యూఢిల్లీ, డిసెంబరు 7

ఒరిస్సా హోమ్ మంత్రి ఏర్పరచిన కళింగట్రస్టు నిధికి విరాళాలిచ్చిన వారెవరు? లెక్కల్లోకిరాని సొత్తు ధారాళంగా చలామణీ పెట్టేందుకేగదా ఈ విరాళాలతంతు' అని పలువురు ప్రతిపక్ష సభ్యులు నేడు రాజ్యసభలో మంత్రిని నిలదీశారు.

కళింగట్రస్టుకు ఇచ్చిన విరాళాలపై ఇన్‌కంటాక్సు అధికారులు చేసిన దర్యాప్తు వివరాలను వెల్లడించవలసిందిగా ప్రతిపక్ష సభ్యులు డిమాండ్ చేశారు. వివరాలను తెల్పడానికి కేంద్ర అర్థికశాఖ స్టేట్‌మంత్రి శ్రీ బి. ఆర్. భగత్ నిరాకరించారు.

ప్రజాక్షేమం దృష్ట్యా వివరాలను వెల్లడించడం తగదంటూ శ్రీ భగత్, శ్రీ పట్నాయక్ మధ్యా అవినీతి నర్యలను కప్పిపుచ్చేందుకు తయారయ్యారు.

స్వతంత్రపార్టీ సభ్యులు శ్రీ లోకనాథ మిశ్రా మాట్లాడుతూ నాశ్యాధారాలను శ్రీ పట్నాయక్‌కు పంపటంలో అర్థం లేదని అన్నారు. శ్రీ పట్నాయక్ యిచ్చిన సమాచారంపై ఆధారపడే ఇన్‌కంటాక్స్ అధికారి దర్యాప్తు జరిపారని అన్నారు. కళింగట్రస్టుకు విరాళాలిచ్చిన అనేకవేలుల పేర్లను బయట పెట్టటానికి ప్రభుత్వం ఎందుకు నిరాకరించారు? అని ఆయన ప్రశ్నించారు.

దర్యాప్తు కొనసాగుతున్న దృష్ట్యా, సమాచారం బయట పెట్టలేమని మంత్రి అన్నారు.

కళింగ ట్రస్టును ప్రారంభోత్సవం జరిగిన సందర్భంలో ఈ నిధికి విరాళా లివ్వవలసిందిగా శ్రీ హరేకృష్ణ మహాతాబ్ ప్రజలను కోరినట్లు తమకు తెలియ జేశారా? అని శ్రీ ఉపాకర్ అడిగారు.

'ఆ సెమినిషి సమావేశానికి హాజరయ్యాడు' అని మంత్రి దొంకతిరుగుడు సమాధానం చెప్పారు.

కళింగట్రస్టుకు విరాలిచ్చిన వ్యక్తుల పేర్లను గురించి శ్రీయుతులు ఎం. గోపంవరెడ్డి, నిరేన్ ఘోష్, అమర్ పట్నాయక్ ప్రశ్నలవర్షంకురిపించారు. లెక్కల్లోకిరాని దొంగడబ్బును చెలామణీ చేసేందుకేకదా ఈ ట్రస్టును ఏర్పాటు చేసింది అని నిగ్గదీశారు.

శ్రీ నిరేన్ ఘోష్ మాట్లాడుతూ ఈ మోసానికంతకూ కారకుడైన శ్రీ పట్నాయక్‌ను ప్రాసిక్యూట్ చేయాలన్నారు. ఆయనను తొలగి ఒరిస్సా ముఖ్యమంత్రిగా చేయబోమని హామీ ఇవ్వాలన్నారు.

సభాధ్యక్షులు శ్రీ జాకీర్‌హుస్సేన్ జోక్యం కల్పించుకొని 'ఈ విషయమై ఈ ప్రశ్నకున్న వాళ్ళేవరూ హామీ ఇవ్వజాలరు' అన్నారు.

ఉత్తర ప్రదేశ్ విధాన సభనుండి ప్రతిపక్షాల వాకౌట్

ఉద్యోగుల అరెస్టులపై ప్రతిపాదించిన వాయిదా తీర్మానతిరస్కరణకునిరసనగా

లక్నో, డిసెంబరు 7

ఉత్తరప్రదేశ్ ఉద్యోగుల సమ్మె నమిత్తరించి జరిపిన అరెస్టులపై చర్చను కోరుతూ జన సంఘ సభ్యుడు ప్రతిపాదించిన వాయిదా తీర్మానాన్ని స్పీకరు తిరస్కరించినందుకు నిరసనగా ఉత్తరప్రదేశ్ విధానసభలోని మూడు ప్రతిపక్షగ్రూపులైన జనసంఘ్, కమ్యూనిస్టుపార్టీ, ఇండిపెండెంట్ సభ్యులు సభనుండి వాకౌట్ చేశారు.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ సుధీర్ ప్రసాద్ త్రిపాఠీ వాయిదా తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ రాష్ట్రంలోని ఉద్యోగులు నిర్వహించిన పనిబహిష్కరణ సమ్మె సందర్భంగా 100 కి 90 మంది పనికి హాజరుకాలేదన్నారు.

సమావేశం జరుపుకొనటానికి అనుమతించి, అక్కడకు వెళుతున్నఉద్యోగులను విన్న అరెస్టు చెయ్యటం శోచనీయమన్నారు. సమావేశంలో ప్రసంగిస్తున్న ఉద్యోగుల సంఘ నాయకుడు శ్రీ వి. యన్. కుష్వాను అరెస్టు చేయకపోవుటద్వారా పోలీసులకు సైతం ప్రభుత్వం పై [illegible] విశ్వాసంలేనిది రుజువైందన్నారు.

ఒక వ్యక్తిపై అరెస్టు వారెంట్ వున్నప్పటికీ అతనిని అరెస్టు చేయుటలో విఫలం పొందినందువలన హోం మంత్రి, పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్‌లు రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

90 శాతం ఉద్యోగులు సమ్మెలో పాల్గొన్నందు వలన ఈ వాయిదా తీర్మానాన్ని చర్చకు అనుమతించాలని సోషలిస్టు పార్టీ పక్ష నాయకుడు శ్రీ రామ్ సుందర్ పాండే అన్నారు.

కమ్యూనిస్టు పక్షనాయకుడు శ్రీ జార్ఖండేరాయ్ ప్రసంగిస్తూ, ప్రభుత్వ కార్యాలయాలలోని ఉద్యోగుల హాజరుపట్టికప్రకారం కేవలం 100 కి 10 మంది మాత్రమే పనికి హాజరయ్యారని, అయినప్పటికీ వారుబాగా సమ్మెపట్ల సానుభూతితోనే హాజరయ్యారన్నారు.

డిప్యూటీ సభా నాయకుడు మాట్లాడుతూ అరెస్టు వారెంట్లు వున్నవారిని అరెస్టుచేయుటలో పోలీసులు సక్రమంగానే ప్రవర్తించారన్నారు.

స్పీకరు సమాధానానికి నిరసనగా ప్రతిపక్షాల సభనుండి వాకౌట్ చేశాయి.

కేంద్రానికి ఆంధ్ర బియ్యం

ముఖ్యమంత్రి హామీ

న్యూఢిల్లీ, డిసెంబరు 7

ఆంధ్ర ప్రజలకు ఉప్పు ఫ్యాక్టరీ ఇవ

అణగారిపోయిన భూస్వాములకు ధైర్యమిస్తున్న మార్క్సిస్టులు

కమ్యూనిస్టులపై పోటీ పార్టీ దాడులకు వీర తెలంగాణా ప్రజా ఉద్యమ పితామహుడు

శ్రీ రావి నారాయణరెడ్డిగారి ఖండన

10 వేల మంది హాజరయిన తిరుమలగిరిసభలో ప్రసంగం

తిర్మలగిరి. (నల్లగొండజిల్లా) డిసెంబరు 6

"కాంగ్రెస్ దుష్టవిధానాలకు వ్యతిరేకంగా ప్రజాపోరాటాలను ఉధృతం చేయవలసిన తరుణంలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని చీల్చి ప్రజలకు తాముచేసిన అపచారం చాలదన్నట్లు మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీవారు అహోరాత్రిళ్ళు ప్రజలకోసం పనిచేసే కమ్యూనిస్టు నాయకులపై దౌర్జన్యాలకు ఒడిగట్టారు. వారిని హత్యచేయడం, వారి ఆస్తిని దోపిడిచేయడం కార్యక్రమంగా పెట్టుకొన్నారు. అణగిపోయిన భూస్వామ్యవర్గం ఇదిచూచి మళ్ళీ గుండెధైర్యం తెచ్చుకొని ప్రజలపైన దాడులు ప్రారంభించిన ఘటనలనుండినైనా వీరు గుణపాఠాలు నేర్చుకోక పోవడం దారుణం'' అని రజాకార్ ఫాసిస్టుమూకలకు నిజాం ఫ్యూడల్ రాచరికానికి వ్యతిరేకంగా సాయుధ పోరాటానికి నాందివాచకం పలికిన తెలంగాణా కమ్యూనిస్ట్ ఉద్యమ పితామహుడు శ్రీ రావి నారాయణరెడ్డి నేడిక్కడ పదివేలమంది హాజరయిన బహిరంగసభలో ప్రసంగిస్తూ విమర్శించారు.

శ్రీ రావి నారాయణరెడ్డి

"నాడు రూపాలులేకుండా పోయిన భూస్వాముల దౌర్జన్యాలు తిరిగి తల ఎత్తడానికి, చివరకు ఈ దౌర్జన్యాలు కృతిమించి హత్యలపరకూ వెళ్ళడానికి కారణాలేమిటి? తొండలో జరిగిన ధారుణ ఉదంతం తెలియచేసేదేమిటి? తమకు వ్యతిరేకంగా పోరాడే ప్రజాశక్తియైన కమ్యూనిస్టు పార్టీ చీలి రెండు కావటమే. కష్టజీవుల పార్టీని చీల్చితే ఏమౌతుందో మనం కండ్లారా చూస్తూనే వున్నాం" అని అదే సభలో ప్రసంగించిన ఈ ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ రాజశేఖరరెడ్డి హెచ్చరించాడు. సూర్యాపేట తాలూకా తిర్మలగిరి గ్రామంలో గ్రామ కమ్యూనిస్టుశాఖ ఆధ్వర్యాన ఈ సభ జరిగింది.

పట్నాయపల్లిలో తాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ పిచ్చిరెడ్డిగారిని మార్క్సిస్టు కమ్యూనిస్టులు పెడరెక్కలు విరిచి కట్టేసిన దారుణ ఉదంతాన్ని ఖండించడానికై జరిగిన అనమ్మతిసభలో తిరుమలగిరి పరిసర ప్రాంతాలనుండి దప్పులు, కొమ్ములు వాయిద్యాలతో ప్రజలు అత్యంత ఉత్సాహంతో వచ్చి పాల్గొన్నారు. ఈ మధ్య భూస్వాముల తుపాకీ గుండ్లకు ఆహుతైన శ్రీ వెంకటయ్యగ్రామమైన తొండనుండి, మార్క్సిస్టు పార్టీవారు శ్రీ పిచ్చిరెడ్డిగారిపై రాక్షసత్వం జరిపిన నాగారం గ్రామంనుండి వందలాది ప్రజలు ఎర్ర జెండాలతో వచ్చి పాల్గొన్నారు.

జిల్లా కమ్యూనిస్టు పార్టీ కార్యవర్గ సభ్యులు, సూర్యాపేట తాలూకా పార్టీ నాయకులలో ఒకరైన శ్రీ మూల అనంతరెడ్డిగారు సభకు అధ్యక్షత వహించారు.

శ్రీ రావి నారాయణరెడ్డి, రాష్ట్రకమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ నీలం రాజశేఖరరెడ్డి, జిల్లా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ ఆరుట్ల రామచంద్రారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీ దర్శభిక్షం, శ్రీ మోటూరు నరసింహయ్య, శ్రీ పల్లా పర్వతరెడ్డి, శ్రీ కట్కూరి రామచంద్రారెడ్డి మిగతా కార్యవర్గ సభ్యులంతా వేదికపై ఆసీనులయ్యారు.

అధ్యక్షులు శ్రీ మూల అనంతరెడ్డి జిల్లా నాయకులందరినీ ప్రజలను పరిచయంచేశారు. ప్రజాకవి శ్రీ సుద్దాల హనుమంతు అమర జీవులకు జోహార్లర్పిస్తూ త్రాస్యంగా గేయం పాడటంతో సభా కార్యక్రమం ప్రారంభమైంది.

తొలుత శ్రీ రాజశేఖరరెడ్డిగారు గత 18 సంవత్సరాల కాంగ్రెస్ పరిపాలనహయాంలో ప్రజలకు సంబంధించిన ఒక్క ప్రధాన సమస్యా పరిష్కరించి బతకలేదంటూ ఈ విధంగా ఉపన్యసించారు.

కాంగ్రెస్ దుష్పాలన

"కాంగ్రెసు దేశాన్ని వరుసగా 18 సంవత్సరాలు పరిపాలించిన తర్వాత నేటికీ ప్రజలను ఎన్నో బాధలు ఎదుర్కొంటున్నవి. కేవలం రైతులు, కూలీలు,మధ్యతరగతి ప్రజలనేగాక సమాజంలో అన్ని వర్గాల ప్రజలూ ఈ బాధలు ఎదుర్కొంటున్నారు. దేశంలోని నలుమూలలా కరువు కాటకాలు ఏర్పడి జీవనోపాధి కన్నవి. జీవితావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నవి. పోలీస్ దౌర్జన్యాలు పెరుగుతున్నవి. ఏ అధికారుని వెళ్ళినా లంచ గొంతనే. వీటన్నింటికి కారకులు ఎవరు? పంటలు పండకపోతే దేవుడే కారణమంటారు కాంగ్రెసువారు. కేవలం వర్షాల వలననే కరువు వచ్చిందని చెప్పటం సరికాదు. గతంలో మనదేశం 30 లక్షల టన్నులవరకు ఆహారధాన్యాలు ఇతరదేశాలనుండి దిగుమతి చేసుకొనేది ఇప్పుడీలోటు 1 కోటి టన్నుల వరకు పెరిగింది. ఇకముందు రెండు కోట్ల టన్నులవరకూ దిగుమతి చేసుకోవలసి రావచ్చు. ఈ రకంగా దిగుమతి చేసినంతే ఏమి జరుగుతుంది? ఖర్చుల రూపంలో విపరీతంగా మనవద్దనుండి డబ్బు గుంజుతారు. అనేక షరతులు మనమీద విధింపబడుతవి. చివరకు అనేక త్యాగాలతో సంపాయించుకున్న మన స్వాతంత్ర్యానికే ప్రమాదం ఏర్పడక తప్పదు.

దీనికంతకూ కాంగ్రెసు నేటివరకు అనుసరిస్తున్న విధానాలే కారణం.

స్వాతంత్ర్యం వచ్చినప్పుడు పుట్టిన బిడ్డ నేడు మేజరైంది. ప్రభుత్వం ఈ పరిస్థితి కంతా ప్రజలేకారణంయని జనాభా ఉత్పత్తి పోటీలా ఏమీలేదనా సెలవిస్తుంది. కనుక పరిపాలనా తీరి లభింపబడులేదని అంటున్నది. కాని ప్రభుత్వాన్ని నేడాకటి అడగదలచాను. దేశంలో ఖర్చేనిస్తులు రాబట్టుచేసులు లేవా? వారిశ్రమశక్తి లేదనికి అక్కడుకుపోరాదుంటేలేదా? ఉత్పత్తిను మాత్రం ప్రభుత్వం జనాలు చెప్పాలి. నేడు దేశంలో పీర్యతిష్ఠన్న పరిస్థితులకు తాము బాధ్యులము కాదని చెప్పవలసిన మాత్రాన కాంగ్రెసును నమ్మేస్తారా తెలియదు.

కొన్ని పరిస్థితులు స్థానికంగనిన మాట నిజమే. మరి ఇంచుమించు స్వతంత్రంతాలు పనుచేస్తున్నవి?

ఇదే నేను ఈకాంగ్రెసును యావన్మంది ప్రశ్నించవలసిన ప్రశ్న." అంటూ ప్రజలను కోపగించుకొనుటకు కోటీశ్వరులకు కల్పించబడుతున్న సౌకర్యాలు శ్రీ రాజశేఖరరెడ్డి సోదాహరణంగావివరించారు. తరువాత ఇలా అన్నారు:

"తాతా బిర్లాలకు నేడు 2, 3 వందల పరిశ్రమలు ఉన్నవి. తాతా ఒకరుకు 10, 12 కోట్ల రూపాయలకు అధిపతి కాగా, నేడు వారు 7 వందల కోట్లకు అధిపతులు. ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాలే వీరిని ఈ విధంగా కోట్ల రూపాయలకు అధిపతులను చేస్తున్నవి. నీవు పైనుండి కిందికి ప్రవహిస్తుంది. కాని దేశంలోని పేదల గుడిసెలనుండి ధనికుల మేడల్లోకి ధనం పయనిస్తుతున్నది నేడు

రైలు ఇంజన్ల తయారీకి తన ప్రభుత్వం జాతీకు కోట్లాది రూపాయలు అప్పుగా ఇచ్చి, లండన్‌లో ఖరీదు చేసి దిగుమతి చేసుకుంటే అయ్యే ధరకంటే లక్ష రూపాయల అదనపు రేటుతో ప్రభుత్వం ఖరీదు చేస్తుంది.

రిహాంపు అనకట్టవలన ఉత్పత్తి అయ్యే విద్యుచ్ఛక్తిలో నగం విల్లాగారి ఫ్యాక్టరీకే సప్లయి చేస్తున్నారు. విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి యూనిటుకుఖర్చే 3 పైసలు కాగా, 2 పైసలకే విల్లాలకుసప్లయి చేస్తూ ఆ సప్లాన్ని పూర్తుగా దానికి రైతులు సేవ్యానికి వాడుకునే విద్యుచ్ఛక్తిపై రేట్లు పెంచింది.

సిర్పూరు కాగితాల మిల్లుకు కావలసిన వెదురు నగరధరకే అదిలాబాదు అడవులనుండి తెచ్చుకునే సౌకర్యం కలిగింపబడింది.

ఈవిధానాలనువ్యతిరేకంగా ప్రజలుఎదురు తిరిగితే పోలీసులు ఎలా రంగంపై ప్రత్యక్షమౌతున్నారో మానవర్ల రామకృష్ణా సిమెంటు ఫ్యాక్టరీ కార్మికులు తమకనీసకోర్కెల కొరకు సాగించినసమ్మె ఉదంతంచెప్పి, లక్ష రూపాయల కరెంటుబిల్లులు ప్రభుత్వానికి ఇచ్చేరామ కృష్ణ బజాజా పరిపుర్నా ఎందుకు పరూపు చేయలేదో ప్రజలు ఆలోచించాలని అన్నారు.

ముసుపులు, అధికపన్నులు

ప్రజలు కోట్లాది రూపాయలు పన్నుల రూపంలో చెల్లిస్తున్నారు. ప్రభుత్వం జాతాను అనలు అమలుజేయదు. ఎక్కడైనా ప్రాజెక్టు కడితే దానా వేయికి ముసుపులు అధికారులు ముసుపులు చెల్లించి కంట్రాక్టు కడితేదాములు కడకుముందే కొట్టుకపోతున్నవి కడెనాయు సాగర్ పట్టి ఉదంతాలు ఈ విషయాన్ని నిజాయితీ చేస్తున్నవి. ఈరోజుకీ మన పక్క రాకాతీయుల కాలం నాటి చెరువులున్నవి. కారణాలు అడుగుతే పరదేశు వచ్చినమీ. కనుక కొట్టుక పోయినవని సమాధానం చెప్తారు. అందేమీ మనకు దాని సమీపపై ప్రతీక్షా కర్తారిన్నమాట. ఇలా పుంది మన ప్రభుత్వ వ్యవహారం.

హరిజనాభివృద్ధికంగా మెనుకబడియున్న ఆంధ్రకు ఉన్నప్పుడే ఇవ్వనుంటే 32 మందిని బలి చేశారు. న్యాయ విచారణ జరపమంటే జరపరు.

ప్రభుత్వ విధానాలు పూర్తిగా దేశంలోని ధనవంతులకు మాత్రమే తోడ్పడుతుండటం వలన రైతులు, కూలీలు, మధ్య తరగతి ప్రజలు, చివరకు ధనవంతులు, పోలీసులు సైతం తమ సమస్యల పరిష్కారానికి బజార్లలోకి రావలసిన అవసరం ఏర్పడుతున్నది. ఒక్కమాటతో చెప్పాలంటే కనుపు నిండిన వారు మాత్రమే ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నేడు సమర్థిస్తున్నారు.

ఈ ప్రభుత్వాన్ని గద్దె నుండి దించకలిగే శక్తి ఎవరికుంది? అని ప్రజలు నేడు అంతటా ఆలోచిస్తున్నారు.

ప్రజాతంత్ర శక్తులను కూడ గట్టాలి

కమ్యూనిస్టుపార్టీ గతంలో అనేక పోరాటాలు చేసింది. కొన్ని పోరాటాలలో విజయం సాధించాం. కొన్నింటిలో ఓటమి పొందాం. ఏది ఏమైనా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇంటరిగా గద్దె దించలేనేది యదార్థమైన విషయం. దేశంలోని ప్రజాతంత్ర శక్తులన్నింటినీకూడ గూడటం ద్వారా మాత్రమే ఇది సాధ్యపడుతుందనేదే కమ్యూనిస్టుపార్టియొక్క దృఢ నిశ్చయము.

ఈ పరిస్థితులలో కొంతమంది కమ్యూనిస్టు పార్టీని చీల్చారు. పోటీ కమ్యూనిస్టు పార్టీని నిర్మించారు. ఈ పార్టీలోని కొందరు కూడా జగమెరిగిన నాయకులే. కాని ఆనుభవాన్ని ఉపయోగించుకోలేనివారు. కమ్యూనిస్టు పార్టీని చీల్చటం ద్వారా కాంగ్రెసును ఓడించటం అసాధ్యమైన విషయం. కమ్యూనిస్టు పార్టీ యొక్క చీలికలే సంతోషకరేవి భూస్వాములు, పెట్టుబడిదార్లు మాత్రమే. కమ్యూనిస్టు పార్టీని చీలిస్తే ఏమౌతుందో మీరు చూస్తూనే వున్నారు. నామరూపాలు లేకుండా పోయిన భూస్వాముల దౌర్జన్యాలు తిరిగి తల ఎత్తడానికి, చివరకు ఈ దౌర్జన్యాలు కృతిమించి హత్యలపరకూ వెళ్ళడానికి కారణాలేమిటి? తొండలో జరిగిన దారుణ ఉదంతం తెలియ చేసేదేమిటి? తమకు వ్యతిరేకంగా పోరాడే శక్తి చీలి రెండు కావటమే.

ఉపకారికి అపకారం

తొండలో భూస్వాములు కాల్పులు చేసి ఒకరిని పొట్ట బెట్టుకొని అనేకమందిని గాయాలకు గురిచేస్తే తిరుమలగిరి పార్టీ యావత్తు తొండలోని మార్క్సిస్టు కమ్యూనిస్టులకు అండగా నిలబడింది. అవసరమైన సహకారాన్ని అందించారు. దీనికి ప్రత్యుపకారంగా మార్క్సిస్టు కమ్యూనిస్టులు చేసింది ఏమిటి? పర్యాయపల్లిలో తాలూకా కమ్యూనిస్టుపార్టీ నాయకులైన శ్రీ పిచ్చిరెడ్డి గారిని పెడరెక్కలు విరిచి కట్టేసి హింసించారు. వీరి కేమైనా జ్ఞానముందా? ఈ దర్యలద్వారా వీరేమి గుర్తింప చేశారు? ఈ దర్యలు వీరోచితమైన దర్యలా? లేక రౌడీయిజమా? పోటీపార్టీని నిర్మించి ప్రజలకు చేసిన ద్రోహంచాలక వీరు ఇప్పటికీ ఇంకా ఇలాంటి విద్రోహ దర్యలను ఒడిగట్టటం ఎవరికి తోస్తుంటవో ఆలోచించవలసిందిగా శ్రీ రాజశేఖర్‌రెడ్డిగారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

వాగాడంబరం

ఈ దర్యలు సాగించే మార్క్సిస్టుకమ్యూనిస్టులు పెద్ద పెద్ద మాటలుతాడు మాటరిపబ్లిక్,కాంగ్రెస్‌ఏజంట్లు. కాంగ్రెస్ తోకలు మొదలగునట్టి పదములు కమ్యూనిస్టుపార్టీని చీల్చినవారు నీద్రోహులా? లేక ప్రజాసమస్యల పరిష్కారానికి నిత్యమూ కృషిచేసే కమ్యూనిస్టులద్రోహులా? ప్రజలే తేల్చాలి.

ఈరోజు కాంగ్రెసు చీలికలోపుంది, ప్రజాకాంక్షలను ఈ చీలిక ఎంతైనా తోడ్పడే పరిస్థితులు నెలకొంటాయి ఉన్నవి. ఉభయ కమ్యూనిస్టుపార్టీలు బక్కచిక్కుతుంటే ఆంధ్ర ప్రదేశ్‌లో 80 సీట్లపరచూ గెలిచే అవకాశం ఉన్నది. ఆ దుకనే వారు ముసుపుల ఎంత రూపించుకున్నా. బక్కప్రతిపాదనలు చేశాము. కనీసం ఎన్నికల వరకైనా రూపాయలు అవసరం వుందని కోరాము. కాని వారు ప్రధానోద్దేశ్యం. గ్రామిక ప్రజలు కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన అనతి కాలంలోనే అనేక విజయాలు సాధించారు. అమెరికా 100 సంవత్సరాలలో సాధించిన ప్రగతి సోవియటు యూనియను స్వల్పకాలంలో సాధించినది. తూర్పు యూరోపు దేశాలలో కమ్యూనిస్టు ప్రభుత్వాలుఏర్పడి ప్రజలజీవితంరూపురేఖలనే మార్చివేస్తున్నవి. కోట్లాది జనాభాగల చైనా దేశంలో కూడా విప్లవం విజయవంతమైనది. సామ్రాజ్యవాద శక్తులు మొత్తం ప్రపంచములో వెనుక్కు నెట్టబడ్డాయి. ప్రజాశక్తులు కనీ, వినీ, ఎరుగని రీతిగా బలపడినవి ప్రధానశక్తిగా రూపొందినవి.

కమ్యూనిస్టు దేశాలు బక్కగా ఉన్నంత కాలం సామ్రాజ్యవాదులు అణగి, మణగి ఉన్నారు. యుద్ధాన్ని తీసుకవచ్చే ధైర్యం వారికి లేదు. కాని చైనా సిద్ధాంతాల విషయంలో సోవియట్ యూనియన్‌కు భాషింపటంతో ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమాన్ని చీల్చడానికి ఒడిగట్టటంతో అమెరికా,వియత్నాంలో తన పాసిను పోకడలను ఉధృతం చేసింది. వియత్నామ్‌లో మారణహోమాన్ని తీవ్రతరం చేసింది. వియత్నామ్‌కు కావాడే దొంగలు తామేనను నివయాన్ని రుజువు చేసికోవటానికి సోవియట్ యూనియన్ నియంత్రణం చేయదలచిన ఆయుధ సామగ్రి తన దేశంగుండా చేరనీయకుండా కలిగించ వలసిన ఆటంకాలన్నిండిసీ చైనా కలిగించింది.

ఇండొనీషియాలో చైనావారి ఎత్తుగడలు మరో అడుగు ముందుకుపోయినవి, చైనావారి ఎత్తుగడల పుణ్యమా అంటూ ఆసియా ఖండంలో బలమైన పాంయెన ఇండొనీషియా కమ్యూనిస్టుపార్టీ ఇప్పుడు కోలుకొని విధంగా దెబ్బతిన్నది. వేలాదిమంది కమ్యూనిస్టు దేశభక్తులు ఊచకోతకు గురిచేయబడ్డారు.

మార్క్సిస్టుల దుశ్చర్యలు

చైనావారు ఏనిగటుకొని ప్రపంచంలోని కమ్యూనిస్టు పార్టీలను చీల్చారు. వీరు తమ చీరిక విధానాన్నే భారతదేశంలోని తమ అనుచరులద్వారా ప్రవేశపెట్టారు. పరిణామంగానే భారత కమ్యూనిస్టుపార్టీ నేడు చీరిపోయి వుంది. ప్రపంచ రాజకీయాలలో చైనా అనుసరిస్తున్న విధానాలనే నేడు ఈ దేశంలోని మార్క్సిస్టు కమ్యూనిస్టులు అనుసరిస్తున్నారు. చైనాలో సాంస్కృతిక విప్లవం పేరుతో రెడ్‌గార్డులు సాగించుతున్న దర్యలాంటి దర్యలే నేడు ఇక్కడ వీరుసాగిస్తున్నారు. ఒకవైపు కమ్యూనిస్టుపార్టీ రెండుగా చీలిపోవడంతో అణగిపోయిన భూస్వామ్య వర్గం ప్రాణంపీల్చుకొని ప్రజలపై కాల్పులు సాగిస్తున్నారు. మార్క్సిస్టుకమ్యూనిస్టుపార్టీని చీల్చినవారు కమ్యూనిస్టుపార్టీ నాయకులపై హత్యాప్రయత్నాలు, అస్త్రశస్త్రాలు మొదలగు వీరత్వాలు చేస్తున్నారు పర్యాయపల్లిలో జరిగిన సంఘటన సంగతేమిటి? శ్రీ పిచ్చిరెడ్డిగారిని పెడరెక్కలు విరిచికట్టేసి హింసించారు, ఇదే నేటి వీరి కార్యక్రమం.

ప్రారంభంనుండే ఈ దుందుడుకు వాదులవలన పార్టీ ఎంతగానో నష్టపడిపోయింది. పోలీసు దర్య తదనంతరం పోరాట విరమణ చేయబడింది. ఒంటెత్తు పోకడలతో దుందుడుకు దర్యలకు ఒడిగట్టారు. 1955 లో మహోజ్వల రాకీయ పరిస్థితి తప్పుకు అందనవేసి ప్రజలను నిరాశా నిస్పృహలకు లోను చేశారు. ఇక ఇప్పుడు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజాపోరాటాలను ఉధృతం చేయవలసిన తరుణంలో కమ్యూనిస్టుపార్టీని రెండుగా చీల్చి ప్రజలకు తీరని అపచారం చేశారు. ఇంతేగాక చివరకు కమ్యూనిస్టుఉద్యమాన్ని నిర్మించటానికి అహోరాత్రులు కృషిచేసే వారిపైన, వారి రాకీయాలను అంగీకరించనివారిపైన, దౌర్జన్యాలకుపూనా ఒడిగట్టారు. ఈ దర్యలను అడ్డంచేసినంతేక్ష ప్రజలకు మాత్రం ఉంది. తమ విధానాలవల్ల కలుగుతున్న దుష్పరిణామాలనుండి మార్క్సిస్టుల గుణపాఠాలనేర్చుకోక పోవడం దారుణం.

కమ్యూనిస్టుపార్టీ తెలంగాణాలో ఏవిధంగా ప్రజలపార్టీగా రూపొందినదో సంవత్సరాల కొంది పైజాం నవాబు, రజాకారు మూకలు, కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా సాగిన పోరాటాలను శ్రీ రావి నారాయణరెడ్డిగారు ప్రజలకు గుర్తు చేశారు. అంతర్జాతీయ వ్యవహారాలలో చైనా అనుసరిస్తున్న విచ్ఛిన్నకర పాత్ర ప్రజాతంత్ర ఉద్యమాలకు ఎలాటి నష్టాన్ని చేకూర్చుతున్నదో వివరించి ప్రజలంతా వీరి దర్యలను గమనించి కమ్యూనిస్టుపార్టీని బలపర్చటం చేసినకోవలసిందిగా విజ్ఞప్తిచేసి తమ ఉపన్యాసాన్ని ముగించారు.

తర్వాత నర్సయ్య అనుల్ల రాంచంద్రారెడ్డి, దర్శభిక్షం, కమలాదేవి, కట్కూరి రామచంద్రారెడ్డి జి. పిచ్చిరెడ్డిగారలు ఉపన్యసించారు.

కాకా దళంవారి బుర్ర కథా కాలక్షేపంతో రాత్రి 2.30 గంటలకు "కమ్యూనిస్టుపార్టీ జిందాబాద్, మార్క్సిస్టు కమ్యూనిస్టుల మంగలాం నశించాలి, కాంగ్రెస్ ఓటమికి ఉపకు కమ్యూనిస్టుపార్టీల ఐక్యతఅవసరం" మొదలగు నినాదాలతో తిర్మలగిరి పర్యంతం ప్రతిధ్వనిస్తూండగా సభ విజయవంతంగా ముగిసింది.

1వ తేదీ ఉదయం శ్రీ రాజశేఖరరెడ్డి వంద మంది పాల్గొన్న పార్టీ సభ్యుల జనరల్‌బాడీలో ఉపన్యసించారు.

ప. గోదావరిజిల్లా స్వర్ణకార సమ్మేళన మహాసభ

పాలకొల్లు, డిసెంబరు 6

నర్సాపురం తాలూకా పాలకొల్లులో పశ్చిమజిల్లా స్వర్ణకార సమ్మేళన మహాసభ నవంబరు 27 వ శ్రీ అడ్డేపల్లి సత్యనారాయణ మూర్తి అధ్యక్షతన జరిగినది.

జిల్లా నలుమూలలనుండి సుమారు నాలుగు వందలమంది ప్రతినిధులు వచ్చేరు. ఇంతవరకు జరిగిన సంఘ కృషిపై కార్యదర్శి శ్రీ భట్టాచార్య నివేదించేరు.

ఇటీవల ప్రభుత్వము స్వర్ణకారులకు కలుగజేసిన సమదాయములు గురించి చర్చించి. ఆర్టుకాన్, ఆర్టిసాన్‌తో స్వర్ణకారులు డీలరు పని చేసే స్వేచ్ఛకోల్పోతున్నారు. కనుక ఆ పద్ధతి మార్చుచేసి స్వర్ణకారులు స్వేచ్ఛగా పనిచేసుకొనే సమదాయములు కలుగజేయాలని స్వర్ణకారులకు తీర్మానించవలసినది.

మూతన సంవత్సరమునకు శ్రీ ఎస్. జె. వి. భట్టాచార్య అధ్యక్షులుగను శ్రీ గురజాపు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగను, శ్రీ కొండపల్లి సత్యనారాయణ కోశాధికారిగను, శ్రీ కడియం అప్పారావు, జనరీకభద్రరావు, దల్లపల్లిసత్యనారాయణమూర్తి, ములగాడ చిట్టియారావు, పింజరపు వీరబ్రహ్మంగారలు ఉపాధ్యక్షులుగాను శ్రీ టి. వి. యస్. ప్రకాశరావు, ఖజాంచీగాను వంద్రరావు పట్నాల వెంకటేశ్వరరావు, కడియం సోమరాజుగారు కార్యదర్శులుగను, శ్రీ రామోజీవీరబ్రహ్మం పట్నాల జనయయ్య, బుందరపు కామేశ్వరరావుగార్లను కంట్రోలు కమిటీకు సభ్యులుగా ఎన్నుకొని. అధ్యక్షకార్యదర్శులు కార్యవర్గ సభ్యులను నియమించే అధికారమిస్తూ ఏకగ్రీవంగా తీర్మానించబడినది.

శ్రీ కొల్లి ప్రభృతుల విడుదలకు ఆందోళన

హైదరాబాద్, డిసెంబరు 6

హైదరాబాద్ నగరంలోని ఆమీరుపేట యువజన సంఘ కార్యాలయమునందు శ్రీ పొట్లూరి నాగేశ్వరరావు అధ్యక్షతన సమావేశము జరిగింది. శ్రీ కె. ఎల్. మహేంద్ర, తదుపరి సంగోలియా, సోవియట్ యూనియన్‌ల పర్యటన గురించి వుపన్యసించారు. తదుపరి శ్రీ పొట్లూరి నాగేశ్వరరావు "విశాఖ ఉక్కు కర్మాగారము"పై వుపన్యసించారు.

ఆంధ్రప్రదేశ్ యువజన సమన్వయ కార్యదర్శి శ్రీ కొల్లి నాగేశ్వరరావును జేషరతుగా తక్షణం విడుదలకై కోరుతూ ఒక తీర్మానము చేశారు.

విశాఖ ఉక్కు కర్మాగార ఆందోళనలో పోలీసు కాల్పులకు బలియైన స్మృతిమల స్మారక సూచకముగా రెండు నిమిషములు మౌనమును పాటించారు.

అనావృష్టి, అతివృష్టులవల్ల కర్నూలుజిల్లాలో పంటలకునష్టం

శిస్తు రెమిషన్ ఇచ్చి, సహాయ కార్యక్రమం అమలుజరపాలని శ్రీ పూల సుబ్బయ్య విజ్ఞప్తి

కర్నూలు, డిసెంబరు 6

అనావృష్టి పరిస్థితులకులోనైన కర్నూలు జిల్లాలో శిస్తు రెమిషన్ ప్రకటించి, క్షామ నివారణ కార్యక్రమాలను ప్రభుత్వం అమలుజరపాలని. లేనిచో ప్రజల పరిస్థితులు విషమించగలవని హెచ్చరిస్తూ. జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పూల సుబ్బయ్యగారొక ప్రకటన చేశారు.

అందులో ఇలా వుంది:

"కర్నూలు జిల్లా"లో గత సంవత్సరం వంటలపరిస్థితి అనావృష్టివల్ల తీవ్రమైనకరువు పరిస్థితులకు దారితీసింది. ఈ సంవత్సరం మొదట్లోపడ్డ వర్షాలవల్ల కొంత ఆశజనకముగా వుండగా యిటీవల భారీకుపురాను వర్షాలవల్ల అన్నిరకాల పంటలు దెబ్బతిన్నవి. ప్రత్యేకముగా మార్కాపురం గిద్దలూరు, ఆళ్లగడ్డ తాలూకాల్లో పెద్దనష్టాన్ని కలుగజేసింది.

కుప్పెళ్ళ తాలూకాలో మాగాణి పంట దాదాపు 4 గింట మూడు వంతులు దెబ్బతిన్నది. ఈ విషయం ఆంధ్రజ్యోతి విలేకరి 6-12-66 వ తేదీనాటి పేపరులో తెలియజేసి వున్నారు. మార్కాపురం తాలూకా, గిద్దలూరు తాలూకాల్లోని చాలా దెబ్బల క్రింద వరి పంటకు బ్లాస్టు వగైరా తెగుళ్ళు తగిలి దిగుబడిలో సగానికి పైగా దెబ్బతిన్నది. కొన్ని చోట్ల 0-2-0 పంటకూడా లేదు.

తువాసు రెండువైపులనుండి దాదాపు 18 రోజులుగా కురిసినందున పె తాలూకాల్లో పెద్ద పంటలు పెద్ద యెత్తున దెబ్బతిన్నవి భూములలో ఊటలు పుట్టి, పేనిన పైన్లు పేనినట్లు తన్నిపోయినవి; పరిగె పైరు2అడుగుల వంతు కూడా సందదు, చాలా చోట్ల కూలీ గింజలు కూడా గిట్టుబాటు కావు రాగి పైరు కోడ్దామంటె కాలము దాటింది. పైగా కానిన రాగి చాలా చోట్ల పరల తున్ని వేయవలసి వున్నది. పేనిన కాలము దాటినందున పైన్లు అయ్యే పరిస్థితులు లేవని వాపోతూ వున్నారు.

పొగాకువేసిన రైతుల నష్టం చెప్పనలవి కాదు. పెట్టిన పెట్టుబడికోసమా పూర్తిగా దెబ్బతిన్నది. పీపాములకు శిస్తులు వడ్డీకిచ్చి యివ్వవలసిన పరిస్థితులు యేర్పడినవి. ఈ పరిస్థితులు గిద్దలూరు తాలూకాలో పూర్తిగా నున్నవి.

భారీ వర్షాలవల్ల దెబ్బతిన్న పేదల ఇళ్లు

భారీవర్షాలవల్ల పేదలయిళ్లు చాలా భాగం కూలిపడి, కూలీ నానాఅవస్థలు పడుతూ వున్నారు. ఈ పరిస్థితి బాగా మార్కాపురం తాలూ లో వున్నది. ఇతర తాలూకాలలో కూడా పరిస్థితి యింతే.

పరిస్థితులు యింత గడ్డుగా వుంటే కర్నూలుజిల్లా కలెక్టరు పంటలు చాలా బాగున్నవని ఆంధ్రజ్యోతి ప్రతినిధితో చెప్పడం చాలా ఆశ్చర్యకరంగా వుంది.

కాన ప్రభుత్వం యీ వర్షాలవల్ల జరిగిన నష్టాన్ని పూర్తిగా తెలిసికొని. బాధితులనిన జోల్లు రైతాంగానికి రిమిషన్‌యిస్తూ, దెబ్బతిన్న రైతాంగానికి వడ్డీలేని అప్పులు మంజూరుచేసి. కూలిన పేదల యిండ్లకు నష్టపరిహారం యింటికి రు 50-0-0 వంతున సాయం మంజూరుచేసి ఆదుకోవలసినదిగా కోరుతూ వున్నాను."

పశుమల వేలము

ప్రభుత్వపశువులపాకం, లాం కి చెందిన పరిచేయబడిన 7 ముక్కజాతి గేదెలు, పడ్డలు 7 మాసాలు 18-12-66 ఆదివారము ఉదయము గం. 11.00 నుండి పాకం ఆవరణలో వేలమువో అమ్మబడును. వేలమువారు పాల్గొనువారు ముందుగా రూ. 50/-లు డిపాజిట్ చెల్లింపవలయును. గెలుపొందినవారు సేల్స్‌టాక్సుతోసహా పూర్తి మొత్తము చెల్లించి పశువులను వెంటనే తీసికొని పోవలయును. పశువుల వివరములు, వరతులు పాకం ఆఫీసునుండి పొందవచ్చును.

పాకం సూపరింటెండెంట్.
లాంపాకం, గుంటూరు-3

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము - వైద్యశాఖ

టెండరు నోటీసు

ఆంధ్రప్రదేశ్‌లోకల ప్రభుత్వ వైద్యశాలలకు ఆహారము, మరియు ఇతర వైద్యశాలావసరమైన వస్తువులు 1-4-1967 నుండి 31-3-1968 వరకు సరఫరా చేయుటకు సీలువేసిన టెండర్లు డూప్లికేటు యందు 2-1-1967 తేదీ సోమవారము మధ్యాహ్నము 2 గంటల వరకు క్రింద కనపరిచిన ఉద్యోగులచే కోరబడుచున్నవి

ప్రభుత్వ వైద్యశాలలు	టెండరు రిసీవుచేయు ఉద్యోగులు
(ఎ) హైదరాబాదు, నికింద్రాబాదు నగర వైద్యశాలలు	అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్‌సర్వీసెస్ (స్టోర్సు).
(బి) జిల్లా హెడ్ క్వార్టర్సు యందుకల వైద్యశాలలు మరియు ఇతర వైద్యశాలలు	జిల్లా వైద్యశాల ఆఫీసర్లు, వైద్యశాల సూపరింటెండెంటు.
(సి) తాలూకా వైద్యశాలలు	మెడికల్ ఆఫీసర్లు.

టెండరు షరతులు, కావలసిన వస్తువుల పట్టీ, వాటి షెడ్యూల్సు డైరెక్టరు ఆఫ్ మెడికల్ సర్వీసెస్ కార్యాలయము నందు, నికింద్రాబాదు, హైదరాబాదు నగరములలో కల వైద్యశాలలను పూర్తిగను పరీక్షలుజరుపబడును. మరియు పైన (బి) (సి)ల యందు పేర్కొన్న వైద్యశాలలకు ఆయా వైద్యశాలల కార్యాలయములు నందును 17-12-1966 తేదీ మొదలు 31-12-1966 వరకు విక్రయింపబడును. టెండరు ఫారములు పొందుటకు ప్రతి గ్రూపునకు, ప్రతి వైద్యశాలకు వేరువేరుగా రూ. 5/- చొప్పున "XXIII మెడ

రేడియో

శనివారం డిసెంబరు 10
శక 1888 * మార్గశిర 19

విజయవాడ

357.1 మీ. (840 కిలోసై.)

ఉదయం: 6.00 వందేమాతరం - సుప్రభాతం; ప్రసారప్రసారాలు; 6.10 భక్తిరంజని. 6.40 అం. వా: 6.45 సూక్తిముక్తావళి; 6.50 బజారు ధరలు; 6.55 విరామసంగీతం; 7.00 తె. వా; 7.15 సంగీత శకుణ (సీనియర్లకు); 7.30 పాలవెల్లి; 8.00 అం.వా; 8.15 హిం. వా; 8.30 వాద్యబృందం; 9.00 సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికులకు; 1.00 హై. రిలే; 1.30 అం. వా; 1.40 హిం; వా; 1.50 తె. వా; 2.00 ప్రసార సమాప్తి;

సాయంత్రం: 5.30 స్థానిక ప్రకటనలు. 5.35 ఆధ్యాత్మ రామాయణ కీర్తనలు; 6.00 అం.వా; 6.05 వాద్యబృందం; 6.15 ప్రాం. వా; 6.25 ముఖ్య ప్రకటనలు; 6.30 పంట సీమలు; 7.00 తె. వా; 7.15 దీక్ష; 7.30 హై. రిలే; 7.45 హై. రిలే; 8.00 కల్పలత - బ్రోచెవారెవరురా; 8.30 రేడియో న్యూసరీల్; 8.40 లలిత సంగీతం; 9.00 అం. వా; 9.15 శ్రీల హృన్మందినం; 9.20 విరామ సంగీతం; 9.30 అఖిలభారత సంగీత కార్యక్రమం; 11.00 అం. వా; 11.05 జన గణ మన - ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ - (ఎ)

463.4 మీ. (740కిలోసై.)

ఉదయం: 6.00 వందేమాతరం, మంగళ ధ్వని, కార్యక్రమ వివరణ; 6.10 భక్తిరంజని; 6.40 అం. వా: 6.45 సూక్తి ముక్తావళి; 6.50 వార్తాసోధి: 7.00 తె. వా: 7.15 వి. రిలే; 7.30 మ్యూలిస్: 7.45 సుగమ సంగీత్; 8.00 అం.వా; 8.15 హిం. వా: 8.30 వి. రిలే; 9.00 ప్రసార సమాప్తి.

11.45 మాధ్యమిక పాఠశాలలకు-ఉర్దూ: 12.05 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికులకు; 1.00 తరుణభారతి యువజనుల కార్యక్రమము: 1.30 అం. వా: 1.40 చిత్రగీతే; 1.50 తె. వా; 2.00 వాతావరణ సూచన; 2.10 ఉ. వా; 2.20 ఉర్దూలో కదంబకార్యక్రమం; 3.00 కన్నడ శ్రోతలకు; 3.15 మ టీశ్రోతలకు 3.30 బాలానందం; 4.00 సమాప్తి.

సాయంత్రం: 5.30 స్థానిక ప్రకటనలు; 5.35 వి. రిలే; 6.00 అం. వా: 6.05 ప్రాం. వా-ఉర్దూ; (హైద్రాబాద్- కడపటిమాత్రమే) 6.15 ప్రాం. వా: 6.25 ముఖ్య ప్రకటనలు. 6.30 వ్యావసాయిక విషయాలు; 7.00 తె. వా; 7.15 దీక్ష; 7.30 విజ్ఞానశాస్త్ర పరిశోధన సమీక్ష; 7.45 మానవ హక్కులు- రూపకం; 8.00 హిందీ ప్రసంగం; 8.10 పరిచయ పత్రం; 8.20 ఉర్దూ ప్రసంగము - 8.30 రేడియో న్యూస్ రీల్; 8.40 చిత్ర సీమ; 9.00 అం. వా: 9.15 ఉ.వా: 9.30 అఖిల భారత సంగీత కార్యక్రమం: 11.00 అం. వా; 11.05 హిం.వా: 11.10 వాతావరణ సూచన- జన గణ మన. ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ - (బి)

కడప

333.3 మీ. (900 కిలో సై)

సాయంత్రం 5.30 నుండి రాత్రి 10.40వరకు శనివారములు మాత్రము

(సా॥ 5.30 నుండి రాత్రి 11.10 వరకు

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలో సై.)

సా॥ 5.30 నుండి రాత్రి 10.40 వరకు

33.42 మీ. (3355 కిలో సై.)

[హైద్రాబాద్ మాత్రమే]

ఉదయం: 6.00 హై. ఎ. వలె; 7.45 ప్రసార సమాప్తి.

82.50 మీ (4800 కిలోసై)

5.00 హై. ఎ. వలె; 9.00 ప్రసారసమాప్తి.

42.02 మీ. (7140 కిలోసై)

(హైద్రాబాద్ మాత్రమే)

11.45 మ్యూలిస్; 12.05 సమాప్తి.

మధ్యాహ్నము: 12.30 హై. ఎ. వలె; 2.10 చిత్రగీతి; 2.30 క్షిణాంత భారతం; 3.30 హై. ఎ. వలె; 4.00 ప్రసారసమాప్తి.

62.50 మీ. (4800 కిలోసై.)

సాయంత్రం: 5.30 హై. ఎ. వలె; 7.00 తె.వా; 7.15 హై. ఎ. వలె; 8.20 మ్యూలిస్; 8.30 హై. ఎ. వలె; 9.15 శ్రీల హృన్మందినం; 9.30 హై. ఎ. వలె; 11.10 వాతావరణ సూచన-జన గణ మన.-సమాప్తి.

మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలో సై)

ఉదయం: 6.00 వందేమాతరం, మంగళ గానం; 6.40 అం.వా; 6.45 సంగీతాధ్యయనం 7.00 తె. వా; 7.15 సంగీతపంజరి; 7.30 సుకన్యా స్వామివాదన్; 8.00 అం. వా; 8.15 ప్రసార సమాప్తి.

211.3 మీ. (1420 కిలోసై)

మధ్యాహ్నము: 11.55 ప్రాంతీయ తెలుగువారికి; 1.00 ఆంగ్లమున; 1.30 అం. వా: 1.40 హిం. వా: 1.50 తె. వా: 2.00 ప్రసార సమాప్తి.

(5.30నుండి 10.40వరకు 60.98 మీ.సైగూడా)

సాయంత్రం: 5.30 ఆంగ్లం; 6.00 అం వా; 6.05 ప్రాంతీయ తెలుగువారికి; 8.20 స్థానిక ప్రకటనలు - కార్యక్రమ వివరణ; 6.45 పాట్టాబి సుబ్రహ్మణ్య అయ్యర్. 7.00 తె. వా; 7.15 చిత్రగానం; 7.30 గీత మాలిక; 8.00 పుస్తకసమీక్ష; 8.15 హిందీ ప్రసంగం; 8.30 రేడియో న్యూస్‌రీల్; 8.45 వాద్యసంగీతం; 9.00 అం. వా; 9.15 శ్రీల హృన్మందినం; 9.20 విరామసంగీతం; 9.30 ఆంగ్లం; 11.00 అం.వా; 11.05 వాతావరణ సూచన - జన గణ మన - ప్రసార సమాప్తి.

నిడదవోలు బిల్డింగ్, మార్కెటింగ్ సొసైటీలపై విచారణావశ్యకత

నిడదవోలు, డిసెంబరు 8

పశ్చిమ గోదావరి జిల్లా కొవ్వూరు తాలూకా నిడదవోలులోని బిల్డింగ్ సొసైటీ, మార్కెటింగ్‌సొసైటీ అవకతవకలు జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ సంస్థల్లో పనిచేసిన కొందరు ఉద్యోగులు ఈ సంస్థల్లో జరిగిన అవకతవకలు గురించి సమగ్ర విచారణ జరపాలని కోరుతూ పట్టణ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ టి. వి. రత్నం తో శ్రీ కింది ప్రకటన చేశారు.

బిల్డింగ్ సొసైటీకి ప్రముఖ కంట్రాక్టరు శ్రీ ఇంజర్తి నారాయణమూర్తి గారు సొసైటీ ఏర్పడినప్పటినుంచి (19సం॥) కార్యదర్శిగా పనిచేస్తున్నారు. శ్రీ నారాయణమూర్తిగారు సొసైటీ బాకీదార్ల నుండి సుమారు 1,28 000.00 వసూలు చేసి రశీదులు ఇచ్చినారు. ఆ డబ్బు ప్రభుత్వానికి జమకట్టలేదు. శ్రీ నారాయణమూర్తిగారు ఇచ్చిన రశీదులు బోగస్‌రసీదులని తేలినది. బాకీలు కట్టినవారిని తిరిగి కట్టమనేసరికి సహకారశాఖవారు బాకీదార్లకు నోటీసులు ఇచ్చారు.

ఈ కుంభకోణం గురించి విచారణకు వచ్చిన అధికారులవద్ద ఈ డబ్బు మొత్తం కాంట్రాక్టు పనులకు వినియోగించినట్లు శ్రీ నారాయణమూర్తిగారు అంగీకరించినట్లు తెలియుచున్నది. అయినా సంవత్సరములుగా ఇంతవరకు ఎట్టివర్యతీసుకోలేదు. శ్రీ నారాయణమూర్తిగారు అధికారులను స్థానిక యం.యల్.ఎ. శ్రీ అల్లూరి బాపిరాజుగారిద్వారా తనవైన సున్న బార్యులను, నేరములను కప్పిపుచ్చుటకు ప్రయత్నములు చేయుచున్నట్లు తెలియుచున్నది. శ్రీ నారాయణమూర్తిగారు గత 1962 సంవత్సరం ఎన్నికలలో తన తీపుకారు, అనేక చేలరూపాయలు ఇచ్చి శ్రీ బాపిరాజుగారికి విజయమునకు తోడ్పడినందులకు శ్రీ బాపిరాజుగారు శ్రీనారాయణమూర్తిగారి అక్రమాలను వెనకేసుకొస్తున్నారని వినికిడి.

మార్కెటింగ్ సొసైటి ఎరువులు వ్యాపారం చేయుచున్నది. ఈ మార్కెటింగ్ 1963 సంవత్సరం నాటికి 46 వేలు లాభంతో నడుస్తూ వుండేది, ఆలంటి సొసైటి 1965 నాటికి, 33 వేలు నష్టం వచ్చినట్లు, గోదావరులో నున్న 2400 అమోనియా యూరియా మొదలగు బస్తాలు లెక్కలలో లేకుండా పోయినవని,

ఈ విషయంలో తెలిసినంతవరకు అన్నిటిని స్థానిక ప్రజలు డిప్రెషుమెంటువారికి తెలియచేసియున్నారు. కాని ఇంతవరకు ఈ నష్టమునకు దుర్వినియోగమునకు కారణములైన పెద్దలపైన ఇంతవరకు ఎట్టివర్యతీసుకోలేదు. కార్యదర్శిని మాత్రం సస్పెండు చేసినారు. ఈ సొసైటి కార్యకలాపములపైన విచారించుటకు విచారణాధికారిని నియమించినట్లు, ఆ వివరాలు మాత్రము ఇంతవరకు ప్రకటించలేదు. ఇప్పటికి సుమారు ఆరు నెలలు గడిచినవి. ఇంతవరకు దీనికారకులపైన చర్యలు తీసుకోకుండా జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఆల్లూరి బాపిరాజుగారు ప్రయత్నాలు చేయుచున్నట్లు చెప్పుకుంటూ యున్నారు. ఈ కుంభకోణంలో వున్న పెద్ద బందరూ శ్రీ బాపిరాజుగారి అనుయాయులు కాంగ్రెసు పెద్దలుగా చెలామణి అవుచున్నారు.

అధికార్లు రాజకీయ ఒత్తిడికి లొంగకుండా సత్వరంగా సమగ్రమైన విచారణ జరిపి ప్రభుత్వానికి రావలసిన మిల్లింగ్ సొసైటీ డబ్బు, మార్కెటింగ్ సొసైటీలో జరిగిన దుర్వినియోగమయిన డబ్బుకు కారకులయిన వారివద్దనుండి రాబట్టి, బాధితులను కాపాడవలె.

తెలంగాణా హిందీ ప్రచారక సమ్మేళనం

కరీంనగర్, డిసెంబరు 4

కరీంనగరమునందు 15, 16, డిసెంబరు 17, 18, 19 తేదీలలో తెలంగాణా హిందీ ప్రచారక సమ్మేళనం, త్రిభాషా కవి సమ్మేళనం, హిందీ ఉపాధ్యాయ సెమినారు జరుపుటకు నిర్ణయించబడినవి. ఈ సమ్మేళనాన్ని జయప్రదంగా జరుపుటకు శ్రీ జువ్వాడి గౌతమరావు అధ్యక్షులుగను, శ్రీ కె. వి. నరసింగరావు, శ్రీ మదుసూదనరావు మిశ్ర, శ్రీ రాంగోపాల్ లాహోటీ, శ్రీ యస్.యస్. ఆర్. అంజనేయులుగారలు ఉపాధ్యక్షులుగను, శ్రీ బొల్లా భూపతి కోశాధ్యక్షులుగాను, శ్రీ సముద్రాల నాగభూషణం కార్యదర్శిగాను, శ్రీ పి. సుబ్బరాయశర్మ, శ్రీ సి. హెచ్ నరసింహంగారలు కార్యదర్శులుగాను శ్రీ డి. వి. చలపతిరావు, శ్రీ సూరజ్‌భాను లాహోటీ, శ్రీ జి. తిరుపతి, శ్రీ వి. వెంకట్రావు, శ్రీ యస్. వెంకటయ్య, శ్రీ జి. తిరుపతిరెడ్డి, శ్రీ జి. సత్యనారాయణ రాజు, శ్రీ బిరకట్‌లాల్ అగర్వాలు, శ్రీ ఎం. హరినారాయణ, శ్రీ యం. శ్యామసుందర కార్యదర్శులుగను, శ్రీ పేమూరి రాధాకృష్ణమూర్తిగారు ఆహ్వాన సంఘం ఏర్పాటు చేయబడింది.

సమ్మేళనమునందు తెలంగాణాకు చెందిన తొమ్మిది జిల్లాలనుండి సుమారు 300 మందికి పైగా హిందీ ప్రచారకులు, ఉపాధ్యాయులు, కార్యకర్తలు పాల్గొనగలరు. శ్రీ రామానందతీర్థ, డా. బూర్గుల రామకృష్ణారావు, శ్రీ వి. వి. గిరి మొదలగు శ్రీ పి. వి. నరసింహారావు, శ్రీ బోర్కర్‌లాల్‌జీ కాపడియా, శ్రీ రాధాకృష్ణజోషీ, శ్రీ పి.వి. రావు వారుగారు, శ్రీ రాగి నరసింహులు, శ్రీ జి. సుబ్రహ్మణ్యం మొదలగు అనేకమంది ప్రముఖులేగాక, తెలుగు, హిందీ ఉపాధ్యాయులుచెందిన 25 మంది ముఖ్య వక్తలు ఆహ్వానింపబడ్డారు. ప్రభుత్వ విద్యా విస్తరణ శాఖ, గవర్నమెంటు ట్రైనింగు కాలేజి, వరంగల్లు వారు ఈ సంవత్సరంలో హిందీ ఉపాధ్యాయ సెమినార్‌కూడా ఏర్పాటు చేయుచున్నారు. అందు బస్సుం వరంగల్, నల్గొండ, అదిలాబాదు, కరీంనగర్, జిల్లాలకు చెందిన ఎన్నిక చేయబడిన 40 మంది హిందీ ఉపాధ్యాయులు పాల్గొనవున్నారు.

గవర్నమెంటు ట్రైనింగు కాలేజీ హిందీ లెక్చరర్ శ్రీ డి. లక్ష్మీనరాయణ యీ సెమినారుకు అధ్యక్షత వహిస్తారు. ఈ సమ్మేళనాన్ని జయప్రదంగా కొనసాగించేందుకై ఆహ్వాన సంఘం కృషిచేస్తూ వున్నది.

శ్రీ చిలుకూరి వీరభద్ర శాస్త్రికి సన్మానం

భీమవరం, డిసెంబరు 5

4వ తేదీ భీమవరంలో సాహిత్యపోషకులు శ్రీ చిలుకూరి వీరభద్రశాస్త్రి గారికి వర్తక సంఘ భవనంలో శ్రీ తటవర్తి కృష్ణమూర్తి గారి అధ్యక్షతన భీమవరం పౌరుల చే సన్మానం జరిగింది.

స్వాగతము తెలుపుచూ శ్రీ పి. వి. నరసింహరాజు ఆహ్వాన సంఘాధ్యక్షులుగా శ్రీ చిలుకూరి వీరభద్రశాస్త్రిగారి జీవిత విశేషములు వ్యాకరణంలో వారి ప్రజ్ఞ గురించి విపులంగా మాట్లాడినారు.

కవిగా, వ్యాకరణ లంకారతో సమానంగా సమాజమునకు వీరు చేసిన కృషి క్షామనీయమని అధ్యక్షులు శ్రీ తటవర్తి కృష్ణమూర్తి అన్నారు.

శ్రీ దిగుమర్తి సీతారామస్వామి తన ప్రసంగంలో ఇలా అన్నారు.

"మహా ప్రస్థానం" "ఎంకిపాటలు"కూడా దక్కని సాహిత్యమే నంటూ శ్రీ చిలుకూరి వీరభద్రరావుగారు, చిలుకూరి వంటివారు శ్రీ శ్రీ, గుడిపాటి వెంకటచలంగారి రచనలు చదివి స్నానం చెయ్యాలి."

శ్రీ చిలుకూరి వీరభద్రశాస్త్రి సమాధానం ఇస్తూ ఇలా అన్నారు.

72 సంవత్సరాల నా జీవితంలో కృషిచేసి దానివల్ల ఆర్థికంగా దెబ్బతిని, దారిద్ర్య దేవతనుండి దూరంగా యుండుటకు తెలుగుదొక్కా నేనుకానవలసి వచ్చింది. ఆంధ్ర దేశంలోని పదమూడు తరాలనుండి వంశ పరిపాటిను నిలబెట్టాలని సంస్కృతంలో కృషి చేయడం, వ్యాకరణం గురించి పరిశోధనలు చెయ్యడం జరిగింది. అయినా విజయం సాధించలేక తెల్లబోయి తొడిగినాను. అధునాతన సాహిత్యంనుగూడా చదువుతాను, "మహా ప్రస్థాన" శ్రీ కాకుండా ఎంకి పాటలను గూడా మెచ్చుకొంటాను, కాష్ఠం లేకపోతే కవిత్వం చెప్పవచ్చు, కవిత్వం, కాష్ఠం లేకపోతే పురాణం చెప్పగలరు, 20 సంవత్సరాలుగా పండితులనిగా బ్రతకాలని ప్రయత్నించి విఫలుడ నయ్యాను.

శ్రీ బొంతా సాగేశ్వరరావు, శ్రీ చిలుకూరి వీరభద్రశాస్త్రికి సువర్ణహస్త పుంటూరు కంకణం కొడిగినారు. శ్రీ డా. పాలకోడేటి సత్యనారాయణగారిచే వందన సమర్పణ జరిగినది.

శ్రీ గురవరాజు కవికి సన్మానం

గుడివాడ, డిసెంబరు 5

సామర్లకోట భారతీసన్మాన సంఘాధ్యక్షులైన నిన్న సాయంత్రం శ్రీ ఓరుగంటి సుబ్బారావుగారి భవనంలో కర్నూలుజిల్లా, కందనవాడ్డపుబిడ శతావధాని శ్రీ ఓంకారం గురవరాజు కవిగారి 73 వ జన్మదినోత్సవం జరిగింది. సభకు శ్రీ పేనం రామ ప్రభుగారు అధ్యక్షత వహించి శ్రీ గురవరాజు కవిగారి ప్రతిభను గౌరవించారు.

భారతీ సన్మాన సంఘ కార్యదర్శి శ్రీ కోగంటి సుబ్బారావుశాస్త్రి నరసాపురం శ్రీ పూసపాటి హనుమంతరావు ప్రభృతులు పంపిన సందేశములను చదివి సన్మాన పత్రమును, వందన తాంబూలమును, సూతన వస్త్రములను కవిగారికి సమర్పించారు.

శ్రీ వలపాని లక్ష్మీనారాయణ వర్మగారు ప్రశంసా పద్యాలు చదివారు. శ్రీయుతులు యుల్లంగాలా విజయరావయ్య, కోగంటి సుబ్బారావుల్లు, కర్రెల నరసింహం, నెమ్మాల వెంకటప్పయ్యశాస్త్రి, గుళ్లపల్లి రామబ్రహ్మం, బత్తిన మూర్తుడేయులు, ఓరుగంటి సుబ్బారావుగారు కవిగారి భారతీ కీర్తి సారస్వత సేవను శ్లాఘించారు. కవిగారు అనేక పద్యములను చదివి సభ్యులను రంజింపజేసి, కృతజ్ఞతను దెలియజేశారు.

మోడి నేత్రచికిత్స కేంద్రం

జనవరి 10 నుండి తిరుపతిలో నిర్వహణ

తిరుపతి, డిసెంబరు 4

సుప్రసిద్ధ నేత్రవైద్యుడు డాక్టర్ యం. సి. మోడి తిరుపతిలో జనవరి 10 వ తారీకు నుండి 15 రోజులపాటు ఉచితనేత్ర చికిత్స కేంద్రాన్ని నిర్వహిస్తారు.

పట్టణం - పనత - భోజన సదుపాయాలను దేవస్థానంవారు ఉచితంగా కలుగచేస్తారు. ఈ విధంగా 10 శిబిరాలను ఇప్పటి ఇరవరలో డాక్టర్ యం. సి. మోడి నిర్వహించి వున్నారు. (వి. వి.)

గమనిక

నవంబరు 24 వ తేదీ విశాలాంధ్ర పత్రికలో "కమ్యూనిస్టు, మార్క్సిస్టు పార్టీలవారిపై కేసులు" అన్న వార్తలో, రామస్వామి పడిదాలుగారలు మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీకి చెందినవారని పొరపాటుగా ప్రకటించబడినది.

శ్రీ రామస్వామి గవర్నమెంటు ప్రెస్ వర్కరు, శ్రీ దేవరాజు తుంగభద్ర ఇండస్ట్రీస్ వర్కరు.

శ్రీశైలం

తిరుపతిలో విగ్గుల ఫ్యాక్టరీ స్థాపన

ప్రభుత్వ వ్యాపార సంస్థతో దేవస్థానం బోర్డు సంప్రతింపులు

తిరుపతి, డిసెంబరు 4

తిరుమలకొండపై భక్తులు తీయించుకొన్న తలనీలాలను తిరుపతిలోనే ఫ్యాక్టరీ పెట్టి ఎగుమతి విగ్గులుగా తయారుచేయించి విదేశాలకు ఎగుమతి చేయడంలో సెల్ట్ ట్రేడింగ్ కార్పొరేషన్ అనుకూలాభిప్రాయం ప్రకటించినందున ఈ విషయమై సెల్ట్ ట్రేడింగ్ కార్పొరేషన్‌తో ఒప్పందం కుదుర్చుకొనుట కోసం బోర్డుచైర్మన్ శ్రీ గాదిరాజు భగన్నాథరాజు సభ్యులు శ్రీ కె. యస్. నారాయణగార్లను అధికారం ఇస్తూ తిరుపతి దేవస్థానం బోర్డు తీర్మానించింది. వారు 4 వ తారీకున ఢిల్లీలో కార్పొరేషన్‌వారితో సంప్రతింపులకు వెళ్ళారు.

ఈనెల 8 వ తారీకు నుండి రెండు రోజుల పాటు తిరుపతి కొండపై సమావేశమైన దేవస్థానం బోర్డు సమావేశం జరిగింది.

హిందూ ధర్మ ప్రచారానికి - గాను నీటాడక లక్ష రూపాయిలను - దేవస్థానం నిధుల నుండి కేటాయిస్తూ తీర్మానించారు.

స్వామివివేకానంద సర్వస్వతిచే హ్యూమన్ కేపిటల్ నిర్వహించబడుతున్న ఆంధ్ర ఆశ్రమాన్ని స్వామిజీ పుత్తరం పేరకు - దేవస్థానంవారు తీసుకొని నిర్వహించుటకు అంగీకరించారు. ఇవ్వబడు ఇక్క సత్రం పుండి. 180 గదులతో వున్న యీ సత్రాన్ని - దేవస్థానం వారు అభివృద్ధిపరిచి - యాత్రికులకు వుపయోగిస్తారు.

మంగళగిరి వైద్యోద్యోగుల యూనియన్

మంగళగిరి, డిసెంబర్ 7

ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ మంగళగిరి బ్రాంచి జనరల్ బాడీ సమావేశము నవంబరు 30 న శ్రీ నాగభూషణముగారి అధ్యక్షతన యీ క్రింది నుదహరించిన కార్యనిర్వాహకులను ఎన్నుకొన్నది.

అధ్యక్షులు: శ్రీ యం. జయరావు, ఉపాధ్యక్షులు: యస్. శంకరప్పా, కార్యదర్శి: వి. భవరాము క్రిష్ణయ్య, అసిస్టెంటు సెక్రటరీ: బి. జయరావు, కోశాధికారి: జి. రామదాసు.

తునిలో హర్తాళ్

మృతవీరుల సంస్మరణ

తుని, డిసెంబరు 6

అఖిలపక్ష కార్యాచరణ సమితి ఆదేశానుసారము విశాఖలో ఉక్కు ఫ్యాక్టరీ ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయినవారి సంస్మరణార్థము తూర్పు గోదావరిజిల్లా తునిలో హర్తాళ్ జరిగింది.

అన్ని రకముల వర్తక సంస్థలు - విద్యాసంస్థలు - సినిమాహాలు మూసివేసి ప్రజలు సహకరించగా తుని బంద్‌జరిగి ఎన్యాహ్నం 2 గంటలకు మౌనంగా నల్లజ్యాక్షీలు ధరించి, నల్లజెండాలు, వ్రత్తి రేపయ్య జిందాబాద్, విశాఖలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మించాలి పోలీసాల్పులపై విచారణ జరిపించాలి ఆంధ్ర సంస్కృతులు, మిగిలిన నినాదాలు నభ్యులు రాజీనామా చేయాలని, ఖాసిన బోర్డులతో పురవీధులగుండా పోలీసులు లారీతో వెంటరాగా ప్రజాస్కంధంపైన ఊరేగింపు జయప్రదముగా ముగిసినది.

పశుసంపదలో శోకదినం

కుటుంబరావు, డిసెంబరు 5

కృష్ణాజిల్లా తిరువూరు తాలూకా దుబ్బచర్ల గ్రామంలో నవంబరు 30 న అఖిలపక్ష కార్యాచరణ కమిటి ఆదేశం మేరకు ఉక్కు ఫ్యాక్టరీ ఉద్యమ సందర్భంలో నేలకొరిగిన అమరవీరులకు జోహారులర్పించుట నిమిత్తం శోకదినం జరిపారు.

ఆ రోజు ఉదయం యువజన వలంటీర్లు ప్రజలకు నల్లజ్యాక్షీలను పంచిపెట్టారు. పండల సంఖ్య లో పెద్దలు పిన్నలు నల్లజ్యాక్షీలను ధరించారు. నృత్యవీరుల మొదలు, ఉక్కు సంకల్పంతో లాఠీదార్లకు ఉరికాకు గుండ్లకు గురయినవారికి తమ గాఢ సానుభూతిని తెలియ పర్చారు.

ఆ రాత్రి గ్రామపంచాయతీ కార్యాలయం ముందు గ్రామముల్లో సమావేశం శ్రీ జొన్నలగడ్డ శంకరయ్య అధ్యక్షతన సమావేశం జరిగినది. ఉక్కుఫ్యాక్టరీ విశాఖపట్నములో స్థాపించాలనే విషయంలో జరిగిన చరిత్రను శ్రీయుతులు రామిచెట్టి వేణుగోపాలరావు, రామిచెట్టి కృష్ణయ్య సమావేశ అధ్యక్షులు శ్రీ జొన్నలగడ్డ శంకరయ్య మాట్లాడారు. తరువాత ఉక్కుఫ్యాక్టరీ ఉద్యమ సందర్భములో మరణించిన వీరులకు జోహార్లు అర్పిస్తూ ఒక నిమిషం పాటు అందరు నిశ్శబ్దంగా నిలబడి శ్రద్ధాంజలి పటించారు

తరువాత యీ క్రింది తీర్మానములను ఏకగ్రీవముగా ఆమోదించారు.

1. కడపలో విద్యుత్ దొరకని దుస్థితి

కడప పట్టణ చౌక డిపోలలో గతవిన కొన్ని మాసముల నుండి ప్రతి నెలా ఆదివారం నుండి రెండవ వారం వచ్చునంత వరకూ విద్యుత్ సాధ్యము ప్రతి నెలా ఇదే దురవస్థేనా!" అని ప్రజలు దిగులుపడిన అడిగితే "పనేమీ చేస్తాయిలేదు" అని జవాబు యిస్తారు.

ప్రభుత్వంవారు పౌరసరఫరాల వారికి పోటా అలాటు చేయుటకు కొదిపినపుడు వారు పైకం చెల్లించే రసీదులు పోటు చేయుటకు కొట్టివినుటలు, దాన్యం డిపోలకు కొనుగోలు చేసుటకు కొట్టివినుటలు తీసుకొని పోయినప్పుడు వారలకు కర నిర్మలంచి విక్రయించుచున్నారు. ఇట్టి పరిస్థితి నుండి ప్రజలు నానా అవస్థలు పడుచూ నష్టకష్టములు పాలగుచున్నారు. ఆ పోటనుకు తిప్పునట్టి నుండి కడుపునొప్పి, వేదనలు, ఎంత అన్నం తిన్నట్టికినీ, కడుపునిండక కడుపు పూర్తి ఏదో ఒక విధమైన చెన్నవలని కానబడుచుంటి ఆనాటికి, మందులతో బాధపడు మహా కడుపులో "ఏకిత పుడుగులు" పడి ప్రజలు పలురకములైన జబ్బులతో అనారోగ్యములకు గురియై అనుపత్రుల పాలుఅయి సుంకులు తంటాలు పడరాని పాట్లు పడుచూ యున్నారు. కావున దయయుంచి ప్రజలు బాగుపడాలంటే ప్రభుత్వం వారు తక్షణమే తగువర్య తీసుకొని మాసేకపు వందలను మూసి వంపిణీ చేయులాగున తగినమైన ఏర్పాట్లు చేయవలెనని.

ఇట్లు
డి. కృష్ణమూర్తిరావు, కడప.

హిందీ పండిత ప్రశిక్షణ విద్యాలయం

మహాశయా,

తెనాలి మారీసుపేటలో హైదరాబాద్ హిందీ ప్రచారసభ వారి ఆధ్వర్యమున 3 సంవత్సరములుగా నడచుచున్న హిందీపండిత ప్రశిక్షణ విద్యాలయమును మూసివేయుచున్నట్లును అక్కడి విద్యార్థులను విజయవాడలో చేర్చుకొనమని అక్కడి విద్యాలయాధికారులకు సూచించినట్లును తెలియచున్నది తెనాలి విద్యాలయమునకు నిర్ణీత సంఖ్యలో విద్యార్థులున్నారు. ఇప్పటికి రెండు మాసముల కోర్సు గూడ పూర్తియైనది. ఇప్పుడు సంవత్సరం మధ్యలో విద్యార్థుల నెక్కడికో పొమ్మనుట వారి పట్ల తీరని అన్యాయం కాగలదు. ఒక వేళ ఆ కాలేజి అధికారులవలన ఏదైన పొరపాటు జరిగినవారిపై తగు చర్యలు తీసికొనుట సమంజసమగాని విద్యార్థులకు సంవత్సరం మధ్యలో అటంకము కలిగించుట విచారకరము. కాన ప్రభుత్వమువారి విషయమును పునరాలోచించి యీ సంవత్సరము వరకైనా ఆ కాలేజిని కొనసాగించి విద్యార్థులకు తగిన న్యాయము కలిగించ కోరుచున్నాను,

ఇట్లు
ఒక విద్యార్థి తండ్రి

భీమవరంలో ఇన్‌లాండ్ కవర్ల కొరత

మహాశయా,

భీమవరంలో ఇన్‌లాండ్ కవర్లు, రిజిస్టర్ రశీదులు నర్టిఫికేట్ ఆఫ్ పోస్టు రశీదులు నెలా ఐదోవారం రోజులనుండి పోస్టాఫీసులో లేక చాలా బాధపడుతున్నారు. ప్రజా సౌకర్యం ఇబ్బందులు వెంటనే గ్రహించి సవరణ చేయవలెనని ప్రభుత్వంవారిని కోరుచున్నాను.

ఇట్లు
వి. సీతారామదాసరావు,
భీమవరం.

సభలు-సమావేశాలు

డిసెంబరు 11, 12, 13 తేదీలలో త్రిపురంలో జరుగనున్న ఆంధ్రప్రదేశ్ సర్వోదయ సమ్మేళన సందర్భంలో ఆం. ప్ర. సారస్వత పరిషత్తి మిత్రమండలి పక్షమున సారస్వత సమ్మేళనము 11, 12 తేదీలలో జరుగుతుంది. మంత్రి శ్రీ వి. వి. నరసింహారావు అధ్యక్షత వహిస్తారు. శ్రీ కలువారి సుబ్బారావు ప్రారంభిస్తారు. ఈ సందర్భమున ఆంధ్ర ఆంధ్రప్రదేశ్ మైత్రి సమ్మేళనమును సర్వోదయ నాయకులు ప్రచారకర్తలే ప్రారంభోత్సవం చేస్తారు. శ్రీ యస్. వి. రామనందం పేర్ని ప్రభృతులు సందేశములు పంపినట్లు అహ్వానింపబడినారు. ఈ సందర్భమున సర్వోదయ సమ్మేళనమూ జరుపబడును.

* * *

కృష్ణాజిల్లా కంకిపాడు బ్లాక్ కమ్యూనిస్టు పార్టీ సభ్యుల సానుభూతిపరుల సమావేశం డిసెంబరు 11 తేదీ ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు కంకిపాడులో జరుగుతుంది. రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ పి. వి. కృష్ణారావు జిల్లా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ దాసరి నాగభూషణరావు సమావేశానికి హాజరవుతారు.

అజంతా రాజీనామా పిలుపు జనరల్ సిన్నికుల సభ్యులు సానుభూతిపరులు పెద్దఎత్తున పాల్గొనవలసినదిగా బ్లాక్ కమ్యూనిస్టు కమిటీ కోరుచున్నది.

* * *

బందరు తాలూకా కమ్యూనిస్టు కమిటీ సమావేశం 13-12-66 వ తేదీ వగలు 2 గంటలనుండి బందరులో జరుగుతుంది. కృష్ణాజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ దాసరి నాగభూషణరావు, కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ చంద్ర రామలింగయ్యగార్లు హాజరు అవుతారు.

బందరులో బాట్మింటన్ పోటీలు ప్రారంభం

బందరు, డిసెంబరు 8

బందరు సైర్ ఆఫీసు ఆవరణలో 12 వ ఆంధ్రరాష్ట్ర బాల్ బాట్మింటన్ ఛాంపియన్ షిప్ పోర్టమెంటు 6 వ తేదీ నుంచి ప్రారంభమయ్యాయి.

ఆహ్వాన సంఘం అధ్యక్షుడు శ్రీ ఎన్. ఆర్. మై. జగదీష్ ప్రసాద్ క్రీడాకారులకు స్వాగతం చెప్పారు. మాజీ పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ నన్నూరి వేణుగోపాలరావు క్రీడోత్సవంలను ప్రారంభోత్సవంగావించారు.

రాష్ట్ర క్రీడా సంఘాధ్యక్షుడు శ్రీ అప్పుమిల్లి రామమోహనరావు, జిల్లా క్రీడా సంఘాధ్యక్షుడు శ్రీ వేమ్ని కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు.

6 వ తేదీ నుంచి 11 వ తేదీ వరకు ఈ క్రీడోత్సవాలు నిర్వహించి రాష్ట్ర క్రీడాకారులను ఎన్నిక చేయనుంటారు.

వ్యవసాయ వస్తువుల ధరలు

విజయవాడ, డిసెంబరు 8

విజయవాడ రీజియల్ అసిస్టెంటు మార్కెటింగ్ డైరెక్టరు డిసెంబరు 7 వ తేదీ వారు అందచేసిన పత్రికా ప్రకటనలోనుండి కొన్నుగోలు చేయు కొన్ని వస్తువుల (ఒక క్వింటాల్ 100 కిలో గ్రాములు లేక 220½ పౌండులు.)

	ధాన్యం	75 కి. 100 కి
నంబర్లు:	విజయవాడ	35.25 47.00
"	కాకినాడ	35.25 47.00
"	చిత్తూరు	— —
అమ్మకాలు:	విజయవాడ	23.25 33.00
"	తాడేపల్లిగూడెం	21.25 33.00
"	కాకినాడ	29.25 33.00
"	ఆముదాల వలస	— —
సన్న కృష్ణకొటాకులు:		

ద. వియత్నాంలో అమెరికా అమానుష కృత్యాలు

1,40,000 మందికి విషవాయు ప్రయోగం

మాస్కో, డిసెంబరు 7

గత సంవత్సర కాలంలో దక్షిణ వియత్నాంలో 1 లక్ష 40 వేలమంది ప్రజలకు అమెరికా విషప్రయోగం చేసి అమానుష కృత్యాలకు పాల్పడిందని నేడిక్కడ మాస్కోలోని వియత్నాంగ్ శాశ్వత దౌత్య ప్రతినిధి దాంగ్ క్వాంగ్ మిన్ వెల్లడించారు. ఈ విషయాన్ని ఒక పత్రికా గోష్ఠిలో ఆయన చెప్పారు.

అమెరికా సైన్యాలు విషపూరిత పదార్థాలను దపాలవారిగా జల్లాయి. ఈ పదార్థాలు పంటలను మాత్రమే నిర్వంసం చేయడం గాకుండా, ప్రజలను, పశువులను కూడా హరించాయని సోవియట్ వార్తా సంస్థ టాస్ తెలిపింది.

వివిధ శక్తులు గలిగిన 8 రకాల విష వాయువులను అమెరికాసైన్యాలు ప్రయోగించాయని వియత్నాంగ్ దౌత్యప్రతినిధి తెలిపాడు.

గత సంవత్సర కాలంలో విషవాయువుల ప్రయోగం పరిణతంగా 7 లక్షల హెక్టార్ల భూమిలోని పంట ధ్వంసమయిందని, 1 లక్ష 40 వేలమంది ప్రజానీకం విషవాయువు ప్రయోగానికి గురై బాధపడ్డారని అన్నాడు. 5 సంవత్సరాల క్రితం ప్రయోగించిన విష వాయువుకన్నా గత సంవత్సర ప్రయోగం 80 రెట్లు అధికమని తెలిపాడు.

కళ్యాణదుర్గలో ఎన్.జి.వో.ల ప్రదర్శన

కళ్యాణదుర్గ, డిసెంబరు 7

కేంద్ర ఎన్.జి.వో. సంఘ విజ్ఞప్తిమేరకు నిన్న ఇక్కడ తాలూకా ఎన్.జి.వో సంఘ కార్యదర్శి శ్రీ భాస్కరరావు ఎన్.జి.వో.ల, ఉపాధ్యాయుల, నాల్గవతరగతి ఉద్యోగుల ప్రదర్శనను ఏర్పాటు చేశారు. సుమారు 300 మంది ప్లేకార్డులతో, బ్యానర్లతో నినాదాలు యిస్తూ ప్రధాన సుకవీధులగుండా పూరేగారు. ప్రదర్శన విజయవంతంగా జరిగింది. తర్వాత స్థానిక హైస్కూలు ఆవరణలో బహిరంగసభ జరిగింది. సభకు సూపర్వైజరు శ్రీ సూర్యనారాయణరావు అధ్యక్షత వహించారు. అన్ని ప్రభుత్వ శాఖలకు చెందిన సభ్యులు సభలో పాల్గొన్నారు. హైస్కూలు ప్రధానోపాధ్యాయుడు శ్రీ టి. వీరమేశ్వరరావు సభ ఉద్దేశాలను వివరించి, న్యాయ సమ్మతమైన తమ హక్కుల కోసం ప్రభుత్వం అవలంబించే నిర్బంధ విధానాన్ని, విభిన్న తర్కంను ఎదుర్కొని ఐక్యపోరాటం జరపవలసిందిగా విజ్ఞప్తి చేశారు. తర్వాత ఏవోవరిణామాలు వస్తాయని ఎవరూ భయపడవలసిన అవసరం లేదనికూడా చెప్పారు. ప్రభుత్వం తమ కోర్కెలను అంగీకరించని పక్షంలో జనవరి 6 న ఏవి నిలుపు

బెంగాల్లో నిషేధాజ్ఞలు ధిక్కరించి విద్యార్థుల ప్రదర్శన

విశ్వవిద్యాలయాన్ని తెరిగి తెరవాలని డిమాండ్

కలకత్తా, డిసెంబరు 7

కలకత్తాలో దాదాపు 50 మంది కళాశాల విద్యార్థులు విశ్వవిద్యాలయాన్ని తెరవాలని డిమాండ్ చేస్తూ పశ్చిమ బెంగాల్ సచివాలయం ముందు నిషేధాజ్ఞలను ధిక్కరించి ప్రదర్శన జరిపి పెద్ద సంచలనం కల్గించారు.

విశ్వవిద్యాలయాన్ని వెంటనే తెరవాలని, ప్రెసిడెన్సీ కళాశాలలో కొంతమంది విద్యార్థులపై తీసుకొన్న శిక్షాచర్యలను ఉపసంహరించుకోవాలనీ, వారిపైగల ఆరోపణలను ఒక నిష్పాక్షికమైన సంస్థ ద్వారా దర్యాప్తు చేయించాలని డిమాండ్ చేస్తూ వీరు నినాదాలిచ్చారు.

వీరు నినాదాలు ప్రారంభించగానే వాళ్లలోనే ఉన్న లాలాబజార్ ప్రధాన కేంద్రంలో ఉన్న పోలీసు బలగాలు హటాహటీన వచ్చి, కొద్దిసేపు అనంతరం వారిని ఆప్రాంతం నుండి తొలగించారు. రాష్ట్ర విద్యామంత్రిని కొద్దిమంది విద్యార్థులు కలుసుకొన్న విమ్మటనే విద్యార్థులను పోలీసులు ఆప్రాంతాలనుండి తొలగించినట్లు చెప్పబడుతున్నది.

కలకత్తా విశ్వవిద్యాలయం నిరవధికంగా మూత

కలకత్తా విశ్వవిద్యాలయాన్ని నిరవధికంగా మూసివేసి వుంచారని సిండికేట్ సమావేశం నేడు తీర్మానించింది. డిసెంబరు 8 వ తేదీనుండి విశ్వవిద్యాలయం పూర్తిగా మూత పడుతున్నట్లు ఈతీర్మానం తెలిపింది. ఇది పనిచేయడానికి విద్యార్థులు వీలుకల్పించడంలేదని, తత్ఫలితం భవిష్యత్తులో ఈ పరిస్థితి మెరుగుపడే సూచనలుసైతం లేవని [illegible] తెలిపింది.

ఎన్నికలలో పరోక్షంగా విదేశీధనం

కాంగ్రెసు పార్లమెంటరీ కాంగ్రెసు సమావేశంలో పలువురి విమర్శ

న్యూఢిల్లీ, డిసెంబరు 7

హెచ్. సి. మాథుర్ మాట్లాడుతూ విదేశధనం ఎన్నికలలో ప్రవేశిస్తున్నదనీ, దానిని నిరోధించాలని అన్నారు. భారతదేశంలో నేలకొల్పుతున్న విదేశ పరిశ్రమల ద్వారా, విక్రయిస్తున్న విదేశ పుస్తకముల ద్వారా విదేశధనం పరోక్షంగా ప్రవేశిస్తున్నదని రఘువీర్ సింగ్ అన్నారు.

వ్యవసాయానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రభుత్వ దండగ బడులను పాడుపు చేయాలనీ, దేశ ఆర్థిక పరిస్థితిపై చర్చిస్తున్న కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ కార్యవర్గ సమావేశంలో అనేకమంది సూచించారు. గత ప్రణాళికను అమలు పరచుటలో జరిగిన అవకతకలను కొంతమంది విమర్శించారు.

ప్రధానమంత్రి ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. ప్రణాళికా మంత్రి అశోక్ మెహతా, ఆర్థికమంత్రి శచీన్ చౌదరికూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. దేశ ఆర్థిక పరిస్థితిపై లోగడ సమావేశాల్లో కూడా ఈ కమిటీ చర్చించింది.

ప్రణాళికాభివృద్ధిలో అనేక పరిశ్రమలను నెలకొల్పామనీ, అయితే అవి వాస్తవ ఉత్పాదక ప్రాతిపదికపై నెలకొల్పబడలేదనీ రాఘువీర్ సింగ్ అన్నారు. పరిశ్రమలకు లైసెన్సులు యిచ్చే విధానంలో అనుసరిస్తున్న తప్పులు విధానమే అందుకు కారణమన్నారు. ప్రణాళికా ప్రాతిపదికపై పారిశ్రామిక ఉత్పత్తి జరుగుటలేదన్నారు.

వ్యవసాయ వస్తువుల ధరలు, ఇతర పారిశ్రామికవస్తువులధరలతో సంబంధంకలిగి వుండాలనీ, వ్యవసాయ, పారిశ్రామిక, ఉద్యోగుల వేతనాలకు సంబంధం వుండాలన్నారు.

ప్రావిడెంటుఫండుకు జేరాయించిన ధనాన్ని వాటి నిర్మాణానికి సరిగా ఉపయోగించుటలేదనీ, కనుక యీ చోరణిని అదుపులో పెట్టాలని అన్నారు.

కార్మికులలో నిర్వర్తుకున్న ఆశాంతిని తొలగించి వారిలో మంచి వాతావరణాన్ని నెలకొల్పడానికి తగిన వేతనాల విధానాన్ని అమలు పరచాలని రామ్‌సుభాగ్ సింగ్ అన్నారు.

శ్రీ సి. డి. పాండే ప్రసంగిస్తూ ప్రణాళికాభివృద్ధి తగ్గుతున్నదని అన్నారు. వ్యవసాయంలోను, పారిశ్రామిక రంగంలోను తగినంతగా ఉత్పాదన పెరిగిపోయిందన్నారు. కృతిమించిన ధరలను అదుపులో పెట్టడానికి కృషి చేయాలన్నారు. ప్రణాళికల ద్వారా తగినంత ఉత్పత్తిని సాధించలేకపోయినట్లయితే ధరలు ఇలాగే పెరిగే ప్రమాదమున్నదని విమర్శించారు.

ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల నిరాహారదీక్ష

బెంగుళూరులో

బెంగుళూరు, డిసెంబరు 6

రాష్ట్రంలోని జూనియర్ ఇంజనీర్ల డిమాండ్లను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లడానికి వీలుగా, రాష్ట్రీ విధానసౌధమందు నగర ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన 5 గురు విద్యార్థులు గల ప్రదర్శన దళం నేడు 24 గంటల నిరాహారదీక్ష ప్రారంభించింది.

గత శుక్రవారం సుమారు 500 మంది ఇంజనీరింగ్ విద్యార్థులు సమ్మె జరుపుతున్నారు. నినాదాలిస్తూ విద్యార్థులు నేడు కుంగిపు జరిపారు.

కొంతమంది విద్యార్థి ప్రతినిధులు ముఖ్యమంత్రిని నిన్న కలుసుకొని జూనియర్ ఇంజనీర్ల డిమాండ్లనుఅంగీకరించాలని విజ్ఞప్తి చేశారు. వేతనాల సంఘం రాష్ట్రీ ప్రభుత్వోద్యోగుల వేతనాలను పరిశీలిస్తున్న దృష్ట్యా, వారి డిమాండ్లను అంగీకరించడం సాధ్యం కాదని, ముఖ్యమంత్రి చెప్పినట్లు భావించబడుతున్నది.

తమ డిమాండ్లను ప్రభుత్వం నిరాకరించడంతో గతమాసం 1500 మంది జూనియర్ ఇంజనీర్లు రాజీనామాలను సమర్పించారు.

నిషేధాజ్ఞలు

సభలను, పూరేగింపులను నిషేధిస్తూ బెంగుళూరు పోలీసు కమిషనర్ నేడు నిషేధాజ్ఞలు జారీచేశారు. వారంపాటు యీ నిషేధాజ్ఞలు అమలులో వుంటాయి. తన అధీన ప్రాంతంలోనే ఈ నిషేధాజ్ఞలు విధింపబడినట్లు ఆయన ప్రకటించారు.

ప్రధానాధ్యాపకపదవికి భాషా పండితులు

హెడ్ మాస్టర్ల నియామక నిబంధనలకు సవరణ

హైదరాబాదు, డిసెంబరు 6

ఆంధ్ర ప్రదేశ్‌లోని మునిసిపల్ పాఠశాలల్లో హెడ్ మాస్టర్ల, హెడ్ మిస్ట్రెస్‌ల నియామకానికి సంబంధించిన నిబంధనల ముసాయిదా కుసవరణలు ప్రవేశపెట్టబడుతోంది.

ఆ ముసాయిదా సవరణలు 1966 జూలై 19 వ తేదీనుండి అమలులోకి వస్తాయి. "పది సంవత్సరాలు సర్వీసుకలిగిన 'పి'గ్రేడు భాషా పండితులు బి. ఎ. లో ఉత్తీర్ణులై, బి.ఇ.డి, ట్రైనింగు అయివుండి, అట్టి వారు కూడా హెడ్‌మాస్టర్లు హెడ్‌మిస్ట్రెస్‌ల పానెల్‌లో చేర్చబడతారు.

చోడవరంలో యన్.జి.వో.ల ప్రదర్శన

చోడవరం, డిసెంబరు 7

నిన్న నిర్వహించిన చోడవరం తాలూకా ఎన్.జి.వో, ఎ, ఉపాధ్యాయుల, నాల్గవ తరగతి వుద్యోగుల ప్రదర్శన జయప్రదంగా జరిగింది. వివిధ సంఘాల బానర్లు, ప్లేకార్డులు వుచ్చుకుని, ప్రదర్శకులు డిసెంబరు 15 వ తేదీలోపున వేతన సంఘ నివేదికను ప్రకటించాలనీ, లేకపోతే తమ వేతనంలో 25 శాతం హెచ్చించాలనీ నినాదాలు యిస్తూ పురవీధులలో పూదేగారు.

తర్వాత కస్తూరిదా పార్కులో బహిరంగ సభ జరిగింది. సభకు శ్రీ మూలపల్లి జగన్నాథరావు అధ్యక్షత వహించారు. ఎన్. జి. వో. సంఘ కార్యదర్శి శ్రీ ఎం. పాండిశివరావు పట్టాయక్ సభ ఉద్దేశాలను వివరించారు.

తమ కోర్కెలపట్ల రాష్ట్రీ ప్రభుత్వం అవలంబించిన పట్టీగట్టిన వైఖరిని, ప్రభుత్వ సహాయ నిరాకరణ పోరాటమే విమర్శిస్తూ, విచారం వ్యక్తం చేశారు. రూపాయి విలువ తగ్గింపువల్ల, కరువు పరిస్థితులవల్ల ఏర్పడిన ప్రస్తుత పరిస్థితిలో న్యాయసమ్మతమైన తమ కోర్కెలను రాష్ట్రీ ప్రభుత్వం పక్కకు పెట్టిన విషయాన్ని సుమారు 50 వేలమంది యస్.జి.వో లు అర్థం చేసుకున్నారని, ప్రభుత్వం అట్టి విధానం అవలంబించడం పొరపాటని విమర్శించారు. ఇప్పటికీ ప్రభుత్వం తన విధానాన్ని మార్చుకోకపోతే, తమ ఆందోళనను తీవ్రతరం చెయ్యవలసి వుంటుందనీ, ప్రత్యక్ష కార్యావరణకు పూనుకోక తప్పదనీ హెచ్చరించారు.

ప్రాథమికోపాధ్యాయ సంఘ కార్యదర్శి శ్రీ సింహాద్రినాయుడు కృష్ణారావు కమిషన్ సిఫారసులను అమలు జరపవలసిందిగా కోరుతూ తీర్మానం ప్రవేశపెట్టారు. తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు. తీర్మానం కాపీ ముఖ్యమంత్రికి పంపబడింది. నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘ కార్యదర్శి శ్రీ ఎం. పెంటయ్య వందన సమర్పణ చేశారు.

కొత్త ఓటర్ల నమోదు కార్యక్రమం

వెంటనే చేపట్టాలని గన్నవరం తాలూకా కమ్యూనిస్టునాయకుని విజ్ఞప్తి

ఉయ్యూరు, డిసెంబరు 7

కొత్త ఓటర్లుగా చేరదలచినవారికి ఇంకా పదిరోజుల సమయం ఉంది. ఈలోగా వారు ఓటర్లుగా చేరాలనీ, కమ్యూనిస్టు శాఖలు, కార్యకర్తలు తదితర ఈ ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని పూర్తిచేయాలని విజ్ఞప్తిచేస్తూ గన్నవరంతాలూకా కమ్యూనిస్టు నాయకులు శ్రీ పెనమకూరి కృష్ణమూర్తి ఈ దిగువ ప్రకటన చేస్తున్నారు.

"ఉయ్యూరు నియోజకవర్గ కమ్యూనిస్టు పార్టీ తరపున నేను యీ రోజున మూడు వీధులలో ఆర్. డి. ఓ. గార్ని వారి ఆఫీసులో కల్సుకుని ఓటర్లను నమోదు చేయించటలో వచ్చిన అనుమానములను గురించి అడిగి తెలుసుకున్నాను. వారు వివరించారు. 1960 సంవత్సరపు రిజిస్ట్రేషన్ ఆఫ్ ఎలక్టోరల్‌రోలు సెక్షను 13 సి లో యీ విధంగా వుంది.

"ఎవరైనను ఓటరుగా ఒక ఎలక్టోరల్ భాగములో చేరదల్చుకున్న యెడల అతను పంపుకునే దరఖాస్తులో - ఆ భాగములు యిదివరకే ఓటరుగా చేరి వున్న ఓటరు పదరు దరఖాస్తులో ధృవీకరణ సంతరం చేయవలెను" అని వున్నది.

ఓటర్ల లిస్టులను 2000 ఓటర్లకు ఒకటి చొప్పున భాగములుగా అచ్చువేయడం జరిగింది. అట్టి భాగములకు సీరియల్‌గా నంబర్లువేసి వేయబడివున్నవి. ఆ భాగములో కొత్తగా ఓటరుగా నమోదు కావలచిన ఓటరు ధరఖాస్తు పారములు ఆ భాగములో యిదివరకే చేరియున్న ఓటరు వ్యవీకరణ సంతరం చేయాలి అంతే కాని వార్డు నేనిసికాదు. 2 వేలకుపైనున్న పెద్ద గ్రామాలలో రెండు లేక అంతకుమించని భాగములుగా ప్రింటు చేశారు. సాధారణముగా అనేక గ్రామాలు ఓటర్లు 2 వేలకు తక్కువగానే ఒక భాగంగానే ప్రింటుచేశారు.

యీ చిన్న గ్రామాలలో వార్డులు అనేకం వున్న భాగం ఒకటేగాన, ఆభాగంలో ఓటరు ఎవరైనా ఒకరు సంతకం చేస్తేసరిపోతుంది. మరొక విషయం-ఎన్నికల జేసీలు లోక్ సభలో ప్రకటించిన గైడ్ లైన్లపై ఆధారపడి ఇంకా ఆఫీసులకు చేరలేదు. ఇంకను ఇంకా పదిరోజుల వరకు పైదు వుంటుంది అని తెలియుచున్నది. కాని తొందరపడి చేస్తేవలసినదోళ్లు ఓటర్లు నమోదు చేయించుటకు ప్రయత్నించగలరు.

పార్లమెంటు సభ్యులకు ప్రేమతో పార్టీ నేను ఏకగ్రీవంగా స్వీకరించి వెళ్లుకోబడ్డాను.

మంత్రుల జల్సాజీవితం

వి. కె. ఆర్. వి. రావు వ్యాఖ్యపై రాజ్యసభలో చర్చ

న్యూఢిల్లీ, డిసెంబరు 7

మంత్రులు, ప్లానింగ్ కమిషన్ సభ్యులు, ఉన్నతాధికారులు జల్సాగా జీవితం గడుపుతున్నారని, ప్లానింగ్ కమిషన్ సభ్యులు శ్రీ వి. కె. ఆర్. వి. రావు చెప్పినట్లు వెలువడిన వార్తపై నేడు రాజ్యసభలో ప్రశ్నోత్తరాల సమయంలో చర్చ జరిగింది.

ఒక్కొక్కమంత్రి జీతంక్రింద, అలవెన్సుల క్రింద ఎంత ఖర్చుచేస్తున్నారు? ఏ మంత్రైనా శీతలం లో గాని, అలవెన్సులలో గాని కొంత భాగాన్ని వదులుకుంటున్నారా? అని ఇండిపెండెంటు సభ్యులు శ్రీ ఎ.డి. మణి ఎస్ ఎస్.పి. సభ్యులు శ్రీ జి. మురహరి, శ్రీ రాజ్‌నారాయణ్ ప్రశ్నించారు.

వస్త్రాలు, గృహ నిర్మాణ, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి శ్రీ యం. సి. శర్మా సమాధానం చెబుతూ, మంత్రులకైనగాలున ఎంత వ్యయం చేయబడుతున్నదో తనకు తెలియదని అన్నారు. అలవెన్సులను విధించిన పరిమితులను మించి మంత్రులుగాని, ప్లానింగ్ కమిషన్ సభ్యులుగాని ఎవరూ ఖర్చుచేయలేదని అన్నారు.

మంత్రుల జీతాలు, సమసాలు అన్నీ పరిశీలనలోనికి తీసుకొన్నప్పుడు సగటున ఒక్కొక్కమంత్రికి నెలకు 7 వేల రూపాయలు ఖర్చు అవుతున్నాయా? అని శ్రీ మణి ప్రశ్నించారు.

1952 వేతనాల అలవెన్సుల చట్టాన్ని సవరించి మంత్రుల జీతాలు, అలవెన్సుల క్రమబద్ధం చేయబడుతున్నాయని శ్రీ శర్మా అన్నారు. మంత్రులు నివసించే ఇండ్లకు నెలకు రు 650 లు అద్దె వుంటుందని తన మంత్రులు నివసించే ఇండ్లకు రు. 350 లు అద్దె వుంటుందని చెప్పారు. పర్మినెంట్, ఎలక్ట్రసిటీ ఇతరసదుపాయాలకు మంత్రులు ప్లానింగ్‌కమిషన్ సభ్యులు రు. 33,500 ఖర్చు చేసుకోవచ్చని, ఉపమంత్రులు రు. 22,500 ఖర్చు చేసుకోవచ్చని పరిమితి ఉన్నదన్నారు.

మంత్రుల ఇల్సా జీవితంపై వ్యాఖ్య నంచినట్లు చెప్పబడుతున్న శ్రీ వి.కె.ఆర్.వి. రావు తన సొంతవ్యాఖ్యనేనున్నా తగ్గించుకొన్నారా? లేక ఇతరుల దృష్టికింయోత్రమే తీసుకు చెప్పుకున్నారా? అని శ్రీ వి. కె. సిన్హా ప్రశ్నించారు.

ఆ విషయం ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షులు శ్రీ అశోక్ మెహతాకే తెలియజేస్తున్నానని మంత్రి శ్రీ శర్మా అన్నారు. "నాకు తెలిసినంతవరకు మంత్రులు తీసుకొన్నంత మంచి ఇల్లునే ఆయన తీసుకున్నారు, ఆయన ఏసదుపాయాన్నీ వదలలేదు అని అన్నారు.

ఈ సందర్భంలో శ్రీ అశోక్ మెహతా వాక్యం కల్పించుకొని, ఏ మంత్రి లేక ప్లానింగ్ కమిషన్‌లోని ఏసభ్యుడు ఏ పదవి పాయలను, అలవెన్సులలో ఎంత భాగాన్ని వదలుకొన్నారు అని తర్కించి ఉపయోగం లేదన్నారు. పరిమితులకు మించి ఎవరూ ఖర్చుపెట్టలేదని అన్నారు.

అంతకు ముందు మంత్రి శ్రీ శర్మా ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, డా. వి. కె. ఆర్. వి. రావు వ్యాఖ్యలో కొంతమంది కార్మికులతో మాట్లాడుతూ చెప్పిన మాటలకు రికార్డులభ్యం కాలేదని అన్నారు. ఆ మాటల సందర్భంగా, ప్లానింగ్ కమిషన్ సభ్యులతో సహా, మంత్రులు నివసిస్తున్న ఇండ్లు పెద్ద ఆవరణలు కల్గివున్నాయని చెప్పారని శ్రీశర్మా అన్నారు.

సింహళంలో అత్యవసర పరిస్థితి రద్దు

కొలంబో, డిసెంబరు 7

సింహళంలో గత జనవరి 8 వ తేదీన ప్రభుత్వం ప్రకటించిన అత్యవసర పరిస్థితి నేటి అర్ధరాత్రితో రద్దుచేయబడుతుందని నేడిక్కడ అధికారయుతంగా ప్రకటించారు.

ప్రభుత్వం తమిళ భాషపై విధించిన ఆంక్షలకు వ్యతిరేకంగా సింహళంలో దేశవ్యాపితంగా చెలరేగిన ఆందోళనోద్యమాన్ని అణచడానికి దేశంలో అత్యవసరపరిస్థితిని ప్రకటించిన విషయం పాఠకులకు విదితమే.

ఈ అత్యవసర పరిస్థితిని పురస్కరించుకొని వార్తాపత్రికలపై విధించిన సెన్సార్‌షిప్ తొలగించబడింది.

అత్యవసర పరిస్థితి పొడిగించాలంటే ప్రతి మాసము ఒక ప్రకటన చేయవలసివుంది.

కానీ సింహళ రక్షణ, విదేశాంగ మంత్రిత్వశాఖల నేటి సాయంత్రం ఒక పత్రికా ప్రకటన విడుదలచేస్తూ నేటి అర్ధరాత్రితో అత్యవసర పరిస్థితి రద్దు అవుతున్నట్లు ప్రకటించారు.

తెత్రీ రాగి గనికి 2 ఫ్రెంచి కంపెనీల తోడ్పాటు

పారిస్, డిసెంబరు 7

భారతదేశంలోని తెత్రీ రాగిగనికి యంత్రసామగ్రి సరఫరా చేయడానికి రెండు ఫ్రెంచి ఇంజనీరింగు సంస్థలు ప్రభుత్వ ఒప్పందంపై సంతకాలుచేశాయని నేడిక్కడ ఒక ప్రకటన వెలువడింది.

మెటాలిక్, ఎస్సా అనే ఈ రెండు ఇంజనీరింగు సంస్థలు వెండర్ పరిశ్రమల బృందంలోని సభ్యురాండ్రు.

ఈ రెండు కంపెనీలు భారతదేశంలో తెత్రీ నిర్మాణాన్ని పర్యవేక్షిస్తాయి.

శ్రీ పత్తి కేశయ్యను బుధవారం ఉస్మానియా ఆసుపత్రినుండి డిస్చార్జిచేస్తారు.

చలనచిత్ర ఘట్టముల పోటీ

ఏవి.ఎమ్ 'లేత మనసులు' ఎన్నిసార్లు చూసినా మళ్లీ మళ్లీ చూడాలనిపించే మహత్తర చిత్రం! బాలనటి బేబీ పద్మిని నటన అపూర్వం! కథాగమనం అద్వితీయం! ఆబాలగోపాలాన్ని అలరింపజేసే అత్యుత్తమ చిత్రమని ఏకగ్రీవంగా ప్రశంసలనందజేసిన ప్రేక్షకమహాశయులకు మా కృతజ్ఞత!

అన్నివర్గాల ప్రేక్షకుల అపూర్వమైన ఆదరణతో 'లేత మనసులు' విశాలాంధ్రలో విజయయాత్ర సాగిస్తున్న సందర్భంలో ప్రేక్షకుల మానసికోల్లాసానికై 'లేత మనసులు' చలనచిత్ర ఘట్టముల పోటీ ఏర్పరచి బహుమతులు సమర్పింప సంకల్పించాము.

ఈ చిత్రములోని ఘట్టాలన్నీ మనోహరంగావున్నా, బేబీ పద్మిని నటించిన 10 ఘట్టములు మాత్రమే ఎన్నుకుని యీ దిగువ ఉదహరించాము. వీటిలో మీకు బాగా నచ్చిన ఘట్టాలను వాటి వాటి యోగ్యతాశ్రేణినిబట్టి వరుసక్రమంలో వ్రాసి పంపవలెను.

ఘట్టముల నంబరు, ఆ ఘట్టముయొక్క 'మకుటము' మాత్రము వ్రాసి పంపిన చాలును!

ఘట్టములు - మకుటములు

1. క్లాసు రూములో లల్లీ-పప్పీ
లల్లీ-పప్పీ ప్రప్రథమంగా క్లాసు రూములో కలుసుకున్నప్పటినుంచి - "పిల్లలు దేవుడు" పాటవరకు మరియు - యింటర్‌వల్ కాగానే వచ్చే సీను!

2. బస్సు స్టాండువద్ద లల్లీ-పప్పీ!
శేఖర్ పప్పీని బస్సు స్టాండులో వదలినప్పటినుంచి లల్లీ-పప్పీ బస్సులో సీటు కోసం పోట్లాడుకునే వరకు

3. లల్లీ-పప్పీ పిక్నిక్‌లో పోట్లాట!
పప్పీమీద లల్లీ అనుమానపడినప్పటినుంచి - వాళ్ళిద్దరూ కుస్తీ పట్టేవరకు

4. ట్రావెలర్స్ బంగాళా గదిలో లల్లీ-పప్పీ
పంతులమ్మ వారిద్దరినీ గదిలో పెట్టినప్పటినుంచీ వాళ్ళు రాజీపడి-ఒకరి యింటికి ఒకరు వెళ్ళాలని నిశ్చయించుకునేవరకు

5. లల్లీ-పప్పీలు మారిపోవుట
లల్లీ (పప్పీగా) తండ్రితో వెళ్ళినప్పటినుంచి - పప్పీ (లల్లీగా) తల్లిని కలుసుకునే వరకు

6. లల్లీ-పప్పీలు పెద్దవాళ్ళ మనసులు మార్చే ప్రయత్నాలు
లల్లీ (పప్పీగా) సీతను గురించి తండ్రిని అరగడంనుంచి పప్పీ (లల్లీగా) వుత్తరం వ్రాసి అమ్మమ్మను ఏడిపించేవరకు

7. లల్లీ-పప్పీలు టెలిఫోన్ సంభాషణ
లల్లీ (పప్పీగా) పప్పీకి ఫోన్ చేసినప్పటినుంచి - సుందరం లల్లీ నిజ స్వరూపం తెలుసుకునేవరకు

8. పప్పీ మనోవేదన
"కోడి" పాట - దాని తరువాత వచ్చే సీను!

9. లల్లీ-పప్పీలు తండ్రి యింట్లో కలుసుకొనుట
లల్లీకి చెప్పి తగిలిందని పప్పీకి ఫోన్‌లో కబురు తెలిసినప్పటినుంచి - తండ్రి పిల్లలిద్దర్నీ గదిలో పెట్టి, తల్లిని బయటకు గెంటివేసే వరకు

10. తిరుపతి కొండమీద లల్లీ-పప్పీ!
లల్లీ-పప్పీలు యింట్లోనుంచి తప్పించుకున్న దిగ్గరనుంచి-తమ తల్లి దండ్రులను సమాధానపరిచి ఏకం చేసేవరకు.

బహుమతుల వివరాలు

1. పూర్తిగా సరైన సమాధానాలకు మొదటి బహుమతి. రూ. 5000
2. ఒక తప్పుతోకూడిన సమాధానాలకు రెండవ బహుమతి. రూ. 3000
3. రెండు తప్పులతోకూడిన సమాధానాలకు మూడవ బహుమతి. రూ. 2000

● ఈ పోటీకి వచ్చే నియమింపబడిన జడ్జీల నిర్ణయమే తుదినిర్ణయము ● పైన తెలిపిన 1, 2, 3 బహుమతులకు అర్హులైనవారు ఒకరికి మించితే ఆ బహుమతి వారందరికి సమానముగా పంచి యివ్వబడును ● ఒక వ్యక్తి సమాధానాలు ఎన్ని విధములుగానైనా పంపవచ్చునుకాని ఏ ఒక్కరికీ ఒకటికి మించి బహుమతి యివ్వబడదు.

● సమాధానాలు పంపుటకు ప్రవేశ రుసుము లేదు ● సమాధానాలు పోస్టుద్వారామాత్రమే పంపవలయును ● దీనికి సంబంధించిన ఉత్తర ప్రత్యుత్తరాలు ఏమియు జరుపబడవు.

● సమాధానాలు మాకు చేరవలసిన ఆఖరు తేదీ: 31-1-67 ● ఈ తేదీకి తరువాత చేరిన సమాధానాలు అంగీకరింపబడవు.

● పోటీ ఫలితాలు బహుమతి పొందినవారి వివరాలు: 15-2-67 న తెలియజేయబడును.

సమాధానాలు పంపవలసిన విలాసము:
ఏవి.ఎమ్. 'లేత మనసులు' చలన చిత్ర ఘట్టముల పోటీ
c/o, నవయుగ ఫిలింస్, గాంధీనగరం, విజయవాడ-3
లేక c/o, నవయుగ ఫిలింస్, రాష్ట్రపతి రోడ్, సికిందరాబాద్.

ఏవి.ఎమ్ 'లేత మనసులు'
ప్రస్తుతం ఆంధ్రప్రదేశమంతటా
అఖండ విజయయాత్ర సాగిస్తూవుంది.

AVM ప్రొడక్షన్సు

డైరెక్షన్: కృష్ణన్ పంజు * సంగీతం: ఎం.ఎస్.విశ్వనాథన్ * మాటలు: డి.వి.నరసరాజు
పాటలు: దాశరథి - ఆరుద్ర

ఛాలెంజి కప్పుకు ప్రధానికి ఆహ్వానం

బ్రిస్బేన్ డిసెంబరు 8

ఈ నెలాఖరులో మెల్‌బోర్నులో జరగనున్న డేవిస్ కప్‌పోటీల్లో భారత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీని ఆహ్వానించనున్నట్లు ఆస్ట్రేలియా లాన్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ బిల్ ఎడ్వర్డ్స్ రాయిటర్ విలేకరితో అన్నారు.

భర్తతోబాటు ఇందిరా ఫారియాను కూడా ఆహ్వానించినట్లు తెలిపారు.

భారత ఆటగాండ్రు శ్రీ రామనాథన్ కృష్ణన్, శ్రీ రమానాథన్, శ్రీ విజయ్ అమృతరాజ్, శ్రీ జైదీప్ ముఖర్జీ, శ్రీ విజయ్ అమృతరాజ్ ఆడుతారు. వారు ఆస్ట్రేలియా వెళ్ళనున్నట్లు తెలుస్తున్నది.

రైల్వే ఇంటర్-డివిజనల్ టెన్నిస్ టోర్నమెంటు

విశాఖపట్నం, డిసెంబరు 8

అగ్నేయ రైల్వే ఇంటర్-డివిజనల్ టెన్నిస్ టోర్నమెంటు పురుషుల సింగిల్స్‌లో విన్న యస్. బాబురావు, వాసుదేవరావును 6-3, 6-3 స్కోరుతో ఓడించాడు.

12వ రాష్ట్ర బాల్ బాడ్మింటన్ పోటీల ఫలితాల వివరాలు

మచిలీపట్నం, డిసెంబరు 7

12 వ రాష్ట్ర బాల్ బాడ్మింటన్ టోర్నమెంటు మచిలీపట్నంలో ప్రారంభమైనది. పురుషుల, స్త్రీల, బాలుర పోటీలు నిర్వహించబడుతున్నవి.

సా॥ ఆడిన ఆటల ఫలితాలు:

పురుషులపోటీ : ఆంధ్ర సెంటిపిక్ కంపెనీ 'ఎ' టీము గాయత్రీ క్లబ్ (మచిలీపట్నం)ను 21-6, 21-6 స్కోరుతోను, ఐ. వి. ఆర్. మెమోరియల్ (అన్నవరం) ఆంధ్రా సైంటిఫిక్ కంపెనీ 'బి' టీమును 21-6, 21-10 స్కోరుతో ఓడించారు.

స్త్రీలు : కల్చరల్ అసోసియేషన్ (విజయవాడ) హంటర్స్ క్లబ్ బాపట్ల టీమును 21-8, 21-10 స్కోరుతో వోడించింది.

బాలురు : మునిసిపల్ ఎంప్లాయిస్ క్లబ్ 'బి' (గుడివాడ) రామ వైస్ (మచిలీపట్నం)ను 21-16, 21-28 స్కోరుతోను, హంటర్స్‌క్లబ్ (బాపట్ల), ఎ. జె. కళాశాల (మచిలీపట్నం) టీమును 21-28, 21-15 స్కోరుతోను, మునిసిపల్ ఎంప్లాయిస్ క్లబ్ 'బి' (గుడివాడ) హెచ్. యం. వి. హెచ్. స్కూలు (గుంటూరు) టీమును 21-18, 21-18 స్కోరుతోను, వెంకటేశ్వరా వైస్ (రాజమండ్రి) జయశ్రీ (కాకినాడ) టీమును 21-16, 21-16 స్కోరుతోను ఓడించారు.

ఉ॥ ఆడిన ఆటల ఫలితాలు:

పురుషులు : సింగరేణికాలరీస్ (కొత్తగూడెం) హిందూకాలేజి (మచిలీపట్నం) టీమును 21-13, 21-2 స్కోరుతోను, దిన్నా మెమోరియల్ (గూడూరు) రామ వైస్ (మచిలీపట్నం) టీమును 21-7, 18-21, 21-15 స్కోరుతోను, ఆంధ్ర జాతీయ కళాశాల (మచిలీపట్నం) కర్నూల్ డిస్ట్రిక్ట్ అసోసియేషన్ కర్నూలు టీమును 18-21, 21-7, 21-14 స్కోరుతోనూ, గాయత్రీ క్లబ్ (మచిలీపట్నం) కడప డిస్ట్రిక్ట్ అసోసియేషన్ (కడప) టీమును 21-18, 21-11 స్కోరుతోనూ, ఓడించాయి.

బాలురు : రామ వైస్ (మచిలీపట్నం) సోషల్ క్లబ్ మచిలీపట్నం టీమును 21-12, 21-12 స్కోరుతోనూ, జయశ్రీ క్లబ్ (కాకినాడ) కిశోర్ వైస్ (మచిలీపట్నం) టీమును 21-24, 21-14 స్కోరుతో ఓడించాయి.

నిన్న జరిగిన ఆటల ఫలితాలు-

పురుషులు : ఆంధ్రా సైంటిఫిక్ అసోసియేషన్ (మచిలీపట్నం) రంగా వైస్ (గూడూరు)ను 21-6, 21-8 స్కోరుతోను, ఎ. జె. కళాశాల (మచిలీపట్నం) గుడివాడ క్లబ్‌ను 21-14, 29-16 స్కోరులోనూ, హిందూ కాలేజి (మచిలీపట్నం) వైర్ సర్వీసును 29-8, 29-18 స్కోరులోనూ, సింగరేణి కాలరీస్ (కొత్తగూడెం) నోబుల్ హైస్కూల్ (మచిలీపట్నం) టీమును 29-9, 29-8 స్కోరుతోనూ, చిన్నా మెమోరియల్ (గూడూరు) నిడుమోలు వైస్‌ను 29-20, 21-8 స్కోరులోనూ, థాంక్ మోటార్స్ 'బి' (రాజమండ్రి) నెల్లూరు డిస్ట్రిక్ట్ టీమును 29-16, 21-8 స్కోరులోనూ, కర్నూల్ డిస్ట్రిక్ట్ అసోసియేషన్ కిషోర్ వైస్ (రేపల్లె) టీమును 29-11, 29-19 స్కోరుతోను ఓడించాయి.

బాలురు : హంటర్ క్లబ్ (బాపట్ల) పాండురంగా వైస్ (మచిలీపట్నం) టీమును 26-21, 29-19, 21-23 స్కోరుతోనూ, వెంకటేశ్వర క్లబ్ (రాజమండ్రి) రంగా వైస్ (గూడూరు) టీమును 21-9, 29-19 స్కోర్‌తోనూ, ఎ. జె. కళాశాల (మచిలీపట్నం) మునిసిపల్ ఎంప్లాయిస్‌క్లబ్ (గుడివాడ) టీమును 21-12, 21-16 స్కోరుతోను ఓడించారు.

స్త్రీలు- హిందూకాలేజి (మచిలీపట్నం) ఎ. జె. కళాశాల టీమును 29-8, 29-19 స్కోర్‌తో ఓడించాయి.

రాష్ట్రబాస్కెట్‌బాల్ పోటీలు

గుంటూరు, డిసెంబరు 7

డిసెంబరు 8 నుండి 11 వ తేదీవరకు గుంటూరు హిందూ కళాశాల ఆటస్థలంలో 13 వ ఆంధ్ర రాష్ట్ర బాస్కెట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలు జరుగనున్నవి. ఈ పోటీలలో మొత్తం 16 టీములు పాల్గొంటున్నవి. ఇవి లీగ్-కం-నాక్ అవుట్ పద్ధతిపై జరుగనున్నవి.

బొంబాయిలో జరిగే జాతీయ పోటీలకు ఆంధ్రజట్టును ఈ పోటీలలో ఎన్నుకుంటారు.

నిజామాబాద్ ధరల సూచి

2 పాయింట్లు పెరుగుదల

హైద్రాబాద్, డిసెంబరు 8

1966 ఆగస్టునెల తదుపరి వినియోగదార్ల ధరల సూచి 2 పాయింట్లు పెరిగింది. ఆగస్టులో 344 పాయింట్లు వుండగా సెప్టెంబరు నాటికి 346 పాయింట్లకు పెరిగింది.

గత సంవత్సరం సెప్టెంబరులో పోల్చుకున్నట్లయితే 33 పాయింట్లు పెరిగింది. అనగా గత సంవత్సరం 313 పాయింట్లు వున్నది.

అహార ధాన్యాల సూచీ 1966 ఆగస్టు నుండి సెప్టెంబరుకు 391 నుండి 393 పాయింట్లకు పెరిగింది.

ఇంటాక్సికెంట్ సూచీ 324 నుండి 393 పాయింట్లకు పెరిగింది.

విజయవాడలో ఎరువులు స్వాధీనం

—ప్రత్యేక గూఢచారి శాఖచే

విజయవాడ, డిసెంబరు 8

విజయవాడలో, కొత్తపేటలో నున్న ఒక ఎరువుల గిడ్డంగివద్ద దు. 5 వేల విలువ గలిగిన 141 బస్తాల యూరియా ఎరువును కృష్ణాజిల్లాగూడవల్లి ప్రత్యేకశాఖ ఇన్స్‌పెక్టర్ శ్రీ పి. పూర్ణచంద్రరావు ఈ నెల 6వ తేదీ ఉదయం పట్టుకున్నారు.

కొత్తపేటలోని రహస్య గిడ్డంగికి చింతలపూడినుంచి ఈ ఎరువులు వచ్చాయని, ఆ సందర్భంగా కాపుకాసి లారీతో సహా, గిడ్డంగిలో నున్న ఎరువులతో సహా స్వాధీనపర్చుకున్నామని పోలీసువర్గాలవారు చెబుతున్నారు. ఈ సందర్భంగా లారీడ్రైవరు, క్లీనరు, మరి యిద్దరిని అరెస్టుచేశారు. అత్యవసర సరకుల చట్టంక్రింద ఈ కేసును నమోదుచేసి దర్యాప్తు జరుపుతున్నారు. (వి.వి.)

యు.పి.లో 8 మంది ఉపాధ్యాయుల అరెస్టు

నిషేధాజ్ఞల ధిక్కరణ

లక్నో, డిసెంబరు 7

144 వ సెక్షన్‌ను ధిక్కరించారన్న నేరంపై ఉత్తర ప్రదేశ్ మాధ్యమిక శిక్షక సంఘానికిచెందిన 8 మంది ఉపాధ్యాయులను నేడు అరెస్టుచేశారు. సోమవారంనుండి నిషేధాజ్ఞలను ధిక్కరించారన్న నేరంపై అరెస్టుచేయబడిన ఉపాధ్యాయుల సంఖ్య 53 కి చేరుకుంది. ఇందులో 7 గురు విధాన పరిషత్‌కు ఛైదినవారు.

ఈరోజు అరెస్టు చేయబడిన 8 మంది ఉపాధ్యాయులు సభా భవనం మొదట చేరి అరెస్టుచేయబడిన ఉపాధ్యాయులను విడుదల చేయాలనీ, ప్రభుత్వ, ప్రయివేటు విద్యా సంస్థలలోని ఉపాధ్యాయుల వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ నినాదాలిచ్చారు.

జీపు ప్రమాదంలో 6 గురి మరణం

కటక్ సమీపంలో

కటక్, డిసెంబరు 7

కటక్‌కు 79 మైళ్ళదూరంలో జరిగిన జీపు ప్రమాదంలో ఒరిస్సా రాష్ట్రం, ఎల్. ఎ శ్రీ మురళిధరితో సహా మొత్తం 6 గురు మరణించారు. మరి 5 మంది గాయపడ్డారు. వారిని అస్పత్రికి చేర్చారు.

కైలాశ నదిపై నిర్మింపబడిన బ్రిడ్జికి ప్రారంభోత్సవం జరుపుకున్న సందర్భంలో ఈ జీపు అక్కడికి వెళుతుండగా ఈ ప్రమాదం జరిగినది.

విజయవాడలో అగ్ని ప్రమాదం

ఒక గడ్డివాము బూడిదపాలు

విజయవాడ, డిసెంబరు 8

విజయవాడలో సత్యనారాయణపురం రైల్వే స్టేషన్ వద్ద రైల్వే క్వార్టర్సుకు ఎదురుగా నున్న ఒక గడ్డివాము నేటి ఉదయం 10.30 గంటల ప్రాంతంలో అగ్నికి ఆహారమయింది.

అగ్నిజ్వాలలయిచుట్టు ప్రక్కలకు వ్యాపించకుండా అగ్నిమాపక దళం వారు చెంతనే వుండటం వల్ల ఆపగలిగారు (వి. వి.)

ఆంధ్రప్రదేశ్ గుమాస్తాల సంఘ అధ్యక్ష కార్యదర్శుల పర్యటన

హైద్రాబాద్, డిసెంబరు 8

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయీస్ (గుమాస్తాలు) సమాఖ్యదశమ వార్షికమహాసభ అధ్యక్షతనబాలికి జరుపనున్నదృష్ట్యా సమాఖ్య అధ్యక్షులు శ్రీ వాసుదేవు, కార్యదర్శి శ్రీ డి. వెంకటేశం వరంగల్, కరీంనగర్, అదిలాబాద్ జిల్లాల్లో పర్యటనజరిపి, స్థానిక పెద్ద రేషన్ డాయుకులను కలుసుకుని వారిసమస్యలపై చర్చలుజరిపారు.

షాపుయజమానులు తమతో సహకరించటంలేదనిజిల్లాగుమాస్తాసంఘాంప్రతినిధులు చెప్పినట్లు శ్రీ వెంకటేశం ఒక ప్రకటనలో తెలియజేశారు. యజమానులు షాపు అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్సు చట్టాన్ని అమలుజరపకుండా ధిక్కరిస్తున్నారనీ, లేబరు ఆఫీసర్లు గుమాస్తాలు చేసిన ఫిర్యాదులను మామూలు పద్ధతుల్లోనే ఖాతరు చేయడం లేదనీ చెప్పారు. గుమాస్తాలకు న్యాయం జరిగేటట్లు చూడవలసిందిగా కార్మిక శాఖ చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు

ప్రకటన

గన్నవరం తాలూకా ఆకునూరు గ్రామ రాపురస్తులు బొమ్మారెడ్డి వాగిరెడ్డి మనుమడు కృష్ణారెడ్డిగారికి కుందేరు గ్రామంలో నున్నయ 1.65 సెంట్లు మాగాణి భూమి కలదనీనీ, దాకలు అస్తి విలువకంటే ఎక్కువైనందున సదరు కృష్ణారెడ్డిగారున్నూ, బాకీదార్లన్నూ కలసి సదరు అస్తిని అమ్మి బాకీలు దామాషా ప్రకారము సర్దుబాటు చేసుకోనుటకై మధ్యవర్తులను పెట్టుకొని, ప్రోనోటు సదరు పొలం స్వాధీనము చేసియున్నారు. కాన ఎవరైనా బాకీదార్లు వున్న యడల ప్రోనోట్లతో 20-12-68 తేదీ లోపల మమ్ము కలుసుకోవలయును. పై తేదీ లోపల ఎట్టి ప్రోనోట్లను మా దగ్గర దాఖలు చేయని యడల ఇతర బాకీలు లేనట్లుగా భావించి సదరు ఆస్తిని రిజిష్టరు చేయించి క్రియ వలంవున్న బాకీల దామాషా ప్రకారం సర్దుబాటు చేయబడునని ఇందు మూలముగా తెలియ జేయడమైనది.

ఇట్లు

గుంటుక వీరరాఘవరెడ్డి

పెదవేగి, 8-12-68



డిసెంబరు 15 వ తేదీకి వెలువడును

దైనందిన జీవిత వ్యవహారాలకు సంబంధించిన సకల సమాచారం పొందుపర్చి

అందాలు చిందే పాకెట్ సైజులో

1967 'విశాలాంధ్ర' డైరీ

డిసెంబరు 15 వ తేదీకి వెలువడుతుంది

విశాలాంధ్ర 1967 డైరీ

డిసెంబరు 15వ తేదీలోగా 25% అడ్వాన్సు పంపిన వారికి మాత్రమే సప్లయి గ్యారంటీ చేయబడును.

డీలక్స్ టైప్ రు. 1—50 | పర్సు అమర్చిన పాకెట్ సైజ్ | డాలరు టైప్ రు. 1—90

ఏజెంట్లకు కమీషన్ 20%

★ అర్థర్డు బ్యాంకు, వి. పి. పి., మనియార్డరు లేక నగదు చెల్లింపు ద్వారా మాత్రమే సంపబడును.
★ ఏ టైపు డైరీలు ఎన్ని కావలెనో అర్థరులో స్పష్టంగా పేర్కొనవలెను.
★ ఈ సంవత్సరం టేబుల్ డైరీలు ప్రచురింపబడలేదు. గమనించ ప్రార్థన.

వివరములకు:

విశాలాంధ్ర ప్రచురణాలయం, విజయవాడ-2

విశాలాంధ్ర బుక్‌హౌస్, సుల్తాన్‌బజారు, హైదరాబాద్